ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -295 పేజీలు - 08 వెల - 06/- మంగళవారం 28 జనవరి 2025

# సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట

- బెయిల్ రద్దు పటిషన్ తిరస్కరించిన ధర్మాసనం
- కేసును బదిలీ చేయాల్సిన అవసర లేదని వ్యాఖ్య
- సుప్రీం తీర్పుతో రఘురామ పిటిషన్ ఉపసంహరణ



న్యూఢిల్లీ, జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భారీ ఊరట లభించింది.. వైఎస్ జగన్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ.. మరోవైపు జగన్ పై ఉన్న కేసులను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు గతంలో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.. రఘురామ కృష్ణంరాజు పిటిషన్ పై జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం విచారణ జరిపింది.. చివరకు ఆ పిటిషన్‌ను డిస్మస్ చేస్తున్నట్టు వెల్లడించింది.. ఇక, జగన్ బెయిల్ ను రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్ ను ఉపసనీహరించుకున్నారు పిటిషనర్.. ఈ పరిణామాలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించినట్టు అయ్యింది.మిగతాది 2లో...

# అందరికీ ఇళ్లు పథకంపై మార్గదర్శకాలు...!!

**ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి**
**రెవెన్యూ మంత్రి చైర్మన్ గా ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ**
**కమిటీలో సభ్యులుగా పురపాలక, గృహ నిర్మాణ శాఖ మంత్రులు, అధికారులు**



అమరావతి, జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
'అందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేడు ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు స్థలం ఇవ్వనున్నారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు.
మిగతాది 2లో...



# త్వరలో రిజిస్ట్రేషన్ హేతుబద్ధీకరణ

**రాజధాని గ్రామాల్లో మాత్రం పెంచడం లేదు**
**మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**



అమరావతి, జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
గత ప్రభుత్వంలో చేసిన భూ అరాచకాలతో ప్రజలకు తీవ్ర సమస్యలు తలెత్తాయని.. రెవెన్యూ సదస్సుల ద్వారా వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నామని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.మిగతాది 2లో...

# ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే పథకాలు అమలు

**నీతి ఆయోగ్ నివేదికపై మీడియా సమావేశంలో చంద్రబాబు**

- రూ.67 వేల కోట్లు అప్పలతో దివాళా తీయించారు
- అప్పలకు వడ్డీకట్టలేని దుస్థితిలో ఆర్థిక పరిస్థితి
- ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే పన్నుల భారం తప్పదు
- మాట తప్పడం ఇష్టంలేక ప్రజలకు వాస్తవం చెబుతున్నా
- ఏపీ ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని వెల్లడి
- కేంద్ర నిధులను మాత్రం మళ్లించలేనని స్పష్టీకరణ



అమరావతి, జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో ఏపీ ఆర్థిక పరిస్థితి బీహార్ కంటే దారుణంగా తయారైందని విమర్శించారు. విశాఖ ఉక్కు, అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇచ్చిందని వెల్లడించారు. డబ్బులు ఉంటే పథకాల అమలుకు క్షణం కూడా ఆలోచించనని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగని, కేంద్రం ఇచ్చిన నిధులను మళ్లించలేనని స్పష్టం చేశారు. మాట తప్పడం ఇష్టం లేక ప్రజలకు వాస్తవం చెబుతున్నానని, ఆర్థిక పరిస్థితి ఏమీ బాగాలేదని, ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే పథకాలు అమలు చేస్తామని చెప్పారు.మిగతాది 2లో...

# అమెజాన్... ఇలాగైతే ఎలా...?



**అమెజాన్ లో గిఫ్ట్ కార్డుల అంశంపై స్పందించిన పవన్**
**కాలపరిమితి ముగిసిన గిఫ్ట్ కార్డుల నుంచి డబ్బు రికవరీ చేయడం కష్టమని వివరణ**

అమరావతి, జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
ప్రముఖ ఈ-కామర్స్ పోర్టల్ అమెజాన్ లో గిఫ్ట్ కార్డుల అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెజాన్ గిఫ్ట్ కార్డుల్లో డబ్బు జమ చేయడం చాలా సులభమైన ప్రక్రియ అని, జమ చేసేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.మిగతాది 2లో...

# గుల్లెయిన్ బారే సింద్రోమ్‌తో తొలిమరణం



**101కు చేరిన పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య**
**16 మంది రోగుల పరిస్థితి విషమం**

ముంబై,జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్): గుల్లెయిన్ బారే సింద్రోమ్‌తో మహారాష్ట్రలో తొలి మరణం నమోదైనట్లుగా తెలుస్తున్నది. సోలాపూర్‌లో ఓ వ్యక్తి మరణించగా.. మరణానికి జీబీఎస్ కారణంగా మరణించినట్లుగా ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.మిగతాది 2లో...

# నిజం ఎప్పటికైనా గెలుస్తుంది

**విశాఖ కోర్టుకు హాజరైన లోకేశ్..**

- 2019లో సాక్షి మీడియా తనపై రాసిన కథనంపై పరువునష్టం దావా వేసిన మంత్రి
- విచారణలో భాగంగా ఈరోజు విశాఖపట్నం కోర్టుకు హాజరైన లోకేశ్
- నిజం తనవైపు ఉందని.. ఎన్నిసార్లయినా వస్తానని వ్యాఖ్య

విశాఖ,జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్):
2019లో సాక్షి మీడియా తనపై రాసిన కథనంపై వేసిన పరువునష్టం దావా కేసులో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈరోజు విశాఖపట్నం కోర్టుకు హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను విశాఖ విమానాశ్రయానికి పలుమార్లు వచ్చానని, టీడీపీ ప్రభుత్వం తనపై లాంజ్‌లో రూ.25 లక్షలు ఖర్చుపెట్టిందని సాక్షి తన కథనంలో రాసిందని మంత్రి ఆరోపించారు. దీనిపై అప్పట్లోనే పరువునష్టం దావా వేశానన్నారు. ఆధారాలు లేకుండా ఇలాంటి వార్తలు ప్రచారం చేస్తే రీజాయిండర్ ఇవ్వాలని నోటీసులు జారీ చేశామని చెప్పారు.మిగతాది 2లో...



# ప్రయాగ్ రాజ్‌లో అమిత్‌షా

**స్వాగతం పలికిన సిఎం యోగి తదితరులు**
**కుంభమేళాలలో స్నానమాచరించిన అమిత్ షా**



ప్రయాగ్‌రాజ్,జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్): ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా కు భారీగా భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. పుణ్యస్నానం కోసం ప్రత్యేక విమానంలో ప్రయాగ్‌రాజ్ చేరుకున్న అమిత్ షాకు సిఎంయోగి ఆదిత్యనాథ్, ఆయన మంత్రివర్గ సహచరులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక బిజెపి నేతలు కూడా అమిత్ షాను స్వాగతించారు. మరోవైపు జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా వైభవోపేతంగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తున్నారు.

## హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే

# విధుల నుంచి తొలగిస్తా

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి : ప్రతినిధి జనవరి 27 ( రిపబ్లిక్ న్యూస్) సత్యసాయి జిల్లా సీకే పల్లి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమశాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మంత్రి సవిత, కలెక్టర్ తోనూ. బీసీ సంక్షేమ శాఖాధికారులతోనూ ఫోన్లో మాట్లాడారు. సీకే పల్లి బాలుర హాస్టల్ లో మధ్యాహ్న భోజనం ఎందుకు సమకూర్చలేదని మంత్రి ఆరా తీశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని మండిపడ్డారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎటువంటి లోటూ రానివ్వొద్దని స్పష్టంచేశారు. విద్యార్థులను ఆకలితో బాధపడేలా చేసిన సీకే పల్లి బీసీ బాలుర హాస్టల్ హెచ్ డబ్ల్యూవో నారాయణ స్వామిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఫోన్లో కలెక్టర్ ను మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ టీఎస్ చేతన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి వివరాలు అందివ్వాలన్నారు. అధికారులపై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, సహించేది లేదని, అవసరమైతే అటువంటి హెచ్ డబ్ల్యూవోలను, ఇతర సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తామని మంత్రి సవిత హెచ్చరించారు.

# సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట

.అయితే కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్‌ను కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్ కేసుల బదిలీకి నిరాకరించిన సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది. గతంలో సుప్రీంకోర్టు ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. ట్రయల్ కోర్టు... రోజు వారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షణ చేయాలని అందువల్ల మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని రఘురామ తరఫు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టుకు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దు, కేసుల ట్రయల్ విచారణ ధర్మాసనం మార్పు చేయాలని రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేశారు. గతంలో ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం విచారించగా.. ఆ తర్వాత జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ముందుకు వెళ్లింది. గత 12 ఏళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు కదల్లేదని.. ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్ కూడా డిస్పోజ్ చేయలేదని రఘురామ తరఫు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బదిలీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు గత విచారణలోనే చెప్పిందని.. తాము ఇప్పుడు కేసు మానిటరింగ్ పూర్తి స్థాయిలో జరగాలని కోరుతున్నామని తెలిపారు. అయితే.. సీబీఐ కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ సీబీఐ అఫిడవిట్ దాఖలు చేసిందని దర్యాప్తు సంస్థ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. మరోవైపు.. ఈ కేసును హైకోర్టు మానిటర్ చేస్తోందని.. ఇంకా కేసు అక్కడ పెండింగ్‌లో ఉందని జగన్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. అన్నివైపులా వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనం.. చివరకు రఘురామ పిటిషన్‌ను డిస్మస్ చేస్తూ ద్విసభ్య ధర్మాసనం ఇవాళ తీర్పు ఇచ్చింది.

# అందరికీ ఇళ్లు పథకంపై మార్గదర్శకాలు

(మొదటి పేజి తరువాయి)

పదేళ్ల కాల పరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్టు వివరించారు. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలకు రూపకల్పన చేశారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకే ఉచిత ఇంటిస్థలం కేటాయిస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు రాష్ట్రంలో ఇంకెక్కడా ఇంటిస్థలం, సొంత ఇల్లు ఉండకూడదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లో లబ్ధిదారులుగా ఉండరాదని తెలిపారు. రెవెన్యూ మంత్రి ఛైర్మన్‌గా ఏర్పాటైన కమిటీ ఈ అందరికీ ఇళ్లు పథకాన్ని పర్యవేక్షిస్తుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పురపాలక, హౌసింగ్ శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు ఈ కమిటీలో సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు.వివిధ శాఖల మధ్య సమన్వయానికి అధికారుల కమిటీని కూడా నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# త్వరలో రిజిస్ట్రేషన్ హేతుబద్ధీకరణ

(మొదటి పేజి తరువాయి)

సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. పేదలకు చెందిన భూముల వివరాలు మార్చే ప్రయత్నం చేసిన అధికారులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింహాచలం పంచగ్రామాల భూముల సమస్యపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకుని పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేన్ విలువల హేతుబద్ధీకరణ త్వరలో ఉంటుందని అనగాని తెలిపారు. గుంటూరు, మార్కాపురం తదితర ప్రాంతాల్లో బుక్ వాల్యూ తక్కువే ఉందన్నారు. కొన్ని చోట్ల తగ్గిస్తే.. మరికొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని అన్నారు. నాలా పన్ను కూడా రేషనలైజ్ చేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రోత్ కారిడార్లలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు ఉంటుందని చెప్పారు. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని నిర్ణయించిన్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయని అనగాని చెప్పారు. దావోస్ పర్యటనలో సీఎం చంద్రబాబును చాలా మంది పారిశ్రామికవేత్తలు కలిసి హామీ ఇచ్చారన్నారు. వైకాపా నిర్బంధాలకు వ్యతిరేకంగా చేసిన 'యువగళం' పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తయిందని చెప్పారు. జగన్ ప్రభుత్వ అడ్డంకులన్నీ అధిగమించి లోకేశ్ పాదయాత్ర చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలనూ రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.

# గుల్లెయిన్ బారే సింద్రోమ్‌తో తొలిమరణం

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రంలో సింద్రోమ్ బారినపడుతున్న రోగుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉన్నది. పుణేలోనే వంద మందికిపైగా రోగులున్నారు. మృతుడిని సోలాపూర్ నివాసిగా గుర్తించారు. సదరు వ్యక్తి కొద్దిరోజుల కిందట పుణేకు వచ్చాడని.. ఆ సమయంలోనే సింద్రోమ్ సోకినట్లుగా భావిస్తున్నారు. ఇమ్యునోలాజికల్ నరాల వ్యాధి గుల్లెయిన్ బారే సింద్రోమ్ వ్యాప్తి పుణేలో ఎక్కువగా కనిపిస్తున్నది. ఆదివారం నాటికి సంఖ్య వందకుపైగా దాటింది. పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య 101కి పెరిగింది. ఇందులో 68 మంది పురుషులు, మరో 33 మంది మహిళలు ఉన్నారు. ఇందులో 16 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నారు. పుణే మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రాపిడ్ రెస్పాన్స్ టీం, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా పుణేలోని సింఘాడ్ రోడ్డులో గరిష్ఠ సంఖ్యలో రోగులను గుర్తించారు. ప్రస్తుతం ప్రత్యేకంగా నిఘా వేశారు. ఇప్పటివరకు, రాష్ట్రంలో 25,578 ఇళ్లను సర్వే చేశారు. ఇందులో 15,761 ఇండ్లు పుణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. మరో 3,719 నివాసాలు చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. 6,098 ఇండ్లు రూరల్ ప్రాంతానికి వస్తాయి. గుల్లెయిన్ బారే సింద్రోమ్.. జీబీఎస్ అనేది రోగనిరోధక నాడీ వ్యాధి. వ్యాధి సోకితే చేతులు, కాళ్లు అకస్మాత్తుగా తిమ్మిరి వస్తాయి. కండరాలు బలహీనంగా మారుతాయి. వ్యాధి లక్షణాల్లో బలహీనత.. విరేచనాలు ఉంటాయి. సాధారణంగా జీబీఎస్ సమస్య బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని కూడా బలహీనంగా మారుస్తుంది. పిల్లలు, యువత ఎక్కువగా ఈ వ్యాధి బానిపడుతున్నారు. వ్యాధి బారినపడ్డ వారంతా కోలుకుంటుండడం విశేషం. తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవాలని, మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని ప్రభుత్వం ప్రజలకు సూచించింది. ఆహారం సైతం శుభ్రంగా ఉంచుకోవాలని.. కూరగాయాలను శుభ్రంగా కడుక్కోవాలని.. బాగా ఉడికించి తినాలని వైద్యశాఖ అధికారులు సూచించారు.

# ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే పథకాలు అమలు

(మొదటి పేజి తరువాయి)

అప్పు చేసి అయినా సరే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం... తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఐదేళ్ల విలువైన సమయాన్ని ఏపీ కోల్పోయిందని, 2019 నాటి వృద్ధి రేటు కొనసాగి ఉంటే రాష్ట్ర సంపద పెరిగేదని అన్నారు. గత ప్రభుత్వ పాలన ఫలితంగా రూ.9.5 లక్షల కోట్ల అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని వివరించారు.

ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎప్పుడూ వెనుకడుగు వేయబోమని ఉద్ఘాటించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులపై వడ్డీలు కట్టలేని దుస్థితిలో ప్రస్తుతం రాష్ట్రం ఉందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.అభివృద్ధి పనుల వల్లే సంపద పెరుగుతుంది. అలాగని అప్పులు చేసి.. పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయి. అప్పులు తిరిగి తీర్చే శక్తి మనకు ఉందో లేదో చూడాలి. అప్పులు చేసి తిరిగి చెల్లించే శక్తి మన రాష్ట్రానికి లేదు. అందుకే గత ప్రభుత్వం.. ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టింది. గత ఐదేళ్లలో వచ్చిన డబ్బును ఏం చేశారో తెలియడం లేదు. తెచ్చిన అప్పులను ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడితే ఆదాయం పెరగదు. గతంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టడం కూడా ప్రస్తుతం కష్టంగా ఉందని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నీతి ఆయోగ్ ఇచ్చిన రిపోర్టుపై సీఎం మీడియా సమావేశం నిర్వహించారు.

స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్-2025 నివేదికపైనా సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. '202223 ఆర్థిక సంవత్సరంలో రూ.67 వేల కోట్లు అప్పులు తెచ్చారు. కానీ, ఆ రుణాలను కనీస స్థాయిలో కూడా అభివృద్ధి ప్రాజెక్టులకు వినియోగించలేదు. వచ్చిన డబ్బులతో వైకాపా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేసింది. రాష్ట్ర ఆదాయం కూడా 17.1 శాతం నుంచి 9.8 శాతానికి తగ్గిపోయింది. అప్పులు 16.5 శాతం మేర పెరిగాయి. వడ్డీ కట్టే మొత్తం కూడా 15శాతం పెరిగింది. ఇవి కాకుండా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ కూడా పెద్ద మొత్తంలో జరిగాయి. వైకాపా హయాంలో ఎక్కువ వడ్డీకి అప్పులు తేవడం, మూల ధన వ్యయం లేకపోవడం, పన్నులు పెంచడం లాంటి వివిధ అంశాల వల్ల ఏపీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని వివరించారు. 'ఆరోగ్యంపై మనం ఎప్పుడూ దృష్టి పెడతాం. ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా చేయగలం. అనారోగ్యంతో ఉంటే ఇంట్లో అందరికీ ఇబ్బందులు వస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగా లేకుంటే అభివృద్ధి పనులు సరిగా చేయలేం. ఇదే కొనసాగితే చివరికి బాధపడేది ప్రజలే. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలి. అభివృద్ధి పనులపై నిధులు ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. గతంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టడం కూడా ప్రస్తుతం కష్టంగా ఉంది' అని చంద్రబాబు అన్నారు. 2022-23లో రూ.7,244 కోట్లు మూలధన వ్యయం చేశారు. ఒక్క జలవనరు ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. 2014-19తో పోలిస్తే గత ఐదేళ్లలో మూల ధన వ్యయం 60శాతం మేర తగ్గిపోయింది. ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ 18వ ర్యాంకులో ఉంది. వృద్ధి రేటు లేకపోవడం వల్ల రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల మేర నష్టపోయింది. ఏటా రూ.76 వేల కోట్ల ఆదాయం పోయింది. అందుకే రాష్ట్రానికి వృద్ధి రేటు అనేది చాలా ముఖ్యమని మా ప్రభుత్వం పదే పదే ప్రస్తావిస్తోంది. తలసరి ఆదాయంలో కూడా పొరుగు రాష్ట్రాలతో పోల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజల కొనుగోలు స్థితి కూడా తగ్గిందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సామాజిక విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు కూడా విడుదల చేశాం. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల్లో భాగంగా 15శాతం వృద్ధి రేటు కోసం

ప్రణాళికలు వేస్తున్నాం. తద్వారా 2047 నాటికి తలసరి ఆదాయం రూ.58,14,916 కు చేరుతుంది. సూపర్ సిక్స్‌లో ఎన్టీఆర్ భరోసాలో భాగంగా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. దీపం 2.0 పథకంలో ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ఇసుక, మద్యం, క్లీన్ ఎనర్జీ, ఎమ్ఎస్ఎమ్ఈ లాంటి కొత్త విధానాలు తీసుకువచ్చాం. రూ.8,258 కోట్ల మేర బిల్లులు క్లియర్ చేశాం. రూ.9015 కోట్ల మేర కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇచ్చి 76 పథకాలు రివైవ్ చేశాం అని అన్నారు. ఇప్పటి వరకు రూ.6,33,568 కోట్ల మేర పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా 4.10 లక్షల ఉద్యోగాలు వస్తాయి. మేం ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగింది. రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. మేము చెప్పిందే ఇప్పుడు నీతి ఆయోగ్ ధృవీకరించింది. వృద్ధిరేటు సాధిస్తే ఆదాయం పెరిగి, అప్పులు తగ్గించుకునే పరిస్థితి వస్తుంది. ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకొచ్చారు. అందుకే డెబ్ట్ రీ షెడ్యూల్‌కి వెళ్తున్నాం. ఆర్థిక రంగంలో సుస్థిరత వస్తేనే రాష్ట్రం గాడిన పడుతుంది. వైకాపా హయాంలో తలసరి ఆదాయం పెరగలేదు. కానీ, తలసరి అప్పు పెరిగింది. గాడిన పెట్టడానికి కొంచెం ఆలస్యం అవుతోంది. ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతోపాటు మెరుగైన పాలన అందిస్తాం' అని చంద్రబాబు అన్నారు.

# నిజం ఎప్పటికైనా గెలుస్తుంది

(మొదటి పేజి తరువాయి)

పదే పదే ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇవాళ కూడా మంత్రి హోదాలో విశాఖకు వచ్చినా పార్టీ ఆఫీసులో బస్సులో నిద్రించినట్లు తెలిపారు. అక్కడ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదన్నారు. వాటర్ బాటిల్స్, రవాణాకు వాహనాలు సైతం తన సొంత డబ్బు నుంచే ఖర్చుపెట్టుకున్నట్లు చెప్పారు. ఈ విషయం తన తల్లి భువనేశ్వరి నుంచి నేర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసు విచారణకు ఇప్పటికి నాలుగుసార్లు హాజరయ్యానని, ఇంకా ఎన్నిసార్లు పిలిచినా విచారణకు హాజరవుతానన్నారు. నిజం తనవైపు ఉందని, ఎప్పటికైనా అది గెలుస్తుందని నమ్ముతున్నట్లు లోకేశ్ చెప్పారు. ఇక మంత్రిగా ఉండటం వల్ల రెగ్యులర్ గా పాదయాత్రలు చేయలేమని, కానీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, వారిని కలిసేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తుంటామన్నారు. ప్రజల నుంచి అర్జీలు తీసుకుని వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అటు అభివృద్ధితో పాటు ఇటు సంక్షేమంపై ఫోకస్ చేసిందని మంత్రి చెప్పుకొచ్చారు. ఇక గత ప్రభుత్వం రూ.3వేల కోట్ల బకాయిలు పెట్టిందని తెలిపారు. ఆ బకాయిలు వరుసగా తాము కట్టుకుంటూ వస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు ఏ బాధ్యత అప్పగించినా అహర్నిశలు కష్టపడతానని అన్నారు. తనవల్ల పార్టీకి ఏనాడూ చెడ్డపేరు రాకుండా చూసుకుంటానని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తున్నాను.. ఇది నాలుగో వాయిదా. నిజం నా వైపు ఉంది.. ఎన్ని సార్లయినా వస్తాను. ఆలస్యమైనా నిజం గెలుస్తుంది. ఈరోజు కూడా మంత్రి హోదాలో నేను వచ్చినప్పుడు పార్టీ ఆఫీసులో బస్సులో పడుకొని సొంత భోజనం తిన్నాను. ప్రభుత్వం నుంచి ఒక్క వాటర్ బాటిల్ కూడా తీసుకోలేదు. వచ్చిన వాహనం కూడా నాదే. సొంత డబ్బుతో డీజిల్ కొట్టించుకున్నా. ఎక్కడా ప్రభుత్వంపై ఆధారపడకూడదని నా తల్లి భువనేశ్వరి చిన్నప్పటి నుంచి నేర్పించారు. సీఎం చంద్రబాబు నాకు ఏ బాధ్యత ఇచ్చినా అహర్నిశలు కష్టపడతా. నావల్ల పార్టీకి ఏనాడూ చెడ్డపేరు రాకుండా చూసుకుంటా. 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు చర్యలు తీసుకుంటాం.

తల్లి, చెల్లినే నమ్మని జగన్.. ఎవరినీ నమ్మరు. డబ్బు కోసం ఆయన పార్టీనే అమ్మేసే రకం. ఇవన్నీ చూసే ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. మా పార్టీని, కార్యకర్తలను విజయసాయిరెడ్డి ఇబ్బంది పెట్టారు. అలాంటి వ్యక్తి తెదేపాలోకి వస్తానంటే ఎందుకు తీసుకుంటాం?విశాఖలో విజయసాయి చేసిన అక్రమాలపై విచారణ జరుగుతోంది. రెడ్‌బుక్ గురించి నేను చెప్పిన విషయం చాలా స్పష్టం. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయి' అని లోకేశ్ అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ టీమ్ దావోస్ పర్యటనపై వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్న వేళ.. మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏడు నెలలలో ఆరు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చామని స్పష్టం చేశారు.. ఇక, 2019లో బ్లూ మీడియా నాపై అసత్య కథనం ప్రచురించింది. తప్పుడు కథనంపై సమాధానం చెప్పాలని అప్పుడే నేను లీగల్ నోటీసు జారీ చేశాను అన్నారు.. మరోవైపు.. తన పాదయాత్రకు రెండేళ్లు అయిన సందర్భంగా.. రాజకీయాలలో పాదయాత్ర ఎంబీఏ లాంటిది అని పేర్కొన్నారు.. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటు వస్తున్నాము. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు పై విచారణ జరుగుతుంది. విశాఖలో జరిగిన అక్రమాలపై కూడా విచారణ సాగుతోంది.. అన్ని వ్యవహారాలపై విచారణ ఒకేసారి జరిగితే ఉన్న పోలీసులు సరిపోరు. క్రమంగా అన్నింటిపై విచారణ జరుగుతుందన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1997 నుంచి దావోస్ కి వెళ్తున్నారని గుర్తుచేసిన ఆయన.. గత ప్రభుత్వంలో ఒప్పందాలు జరిగితే ఎందుకు పరిశ్రమలు స్థాపించలేకపోయారని నిలదీశారు.. మహారాష్ట్రకు ఎక్కువ పెట్టుబడుల రావడానికి కారణం ఒకే ప్రభుత్వం కొనసాగడంగా పేర్కొన్న ఆయన.. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు పెట్టిన సంస్థల ప్రతినిధులను గతంలో జగన్మోహన్ రెడ్డి కలవలేదని దుయ్యబట్టారు.. గుజరాత్ లో 5వ సారి బీజేపీ ప్రభుత్వం రావడం వలన అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు..మన రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకు అభివృద్ధిని పరుగులు పెట్టించాం.. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి గెలవాల్సి ఉందన్నారు. చంద్రబాబు పై మాకు నమ్మకం ఉంది.. కానీ, రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలవలేరు అని హామీ ఇవ్వగలరా? అని దావోస్ ప్రతినిధులు అడుగుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి. పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి తీసుకురావడానికి చాలా కష్టపడుతున్నాం అన్నారు.. మరోవైపు.. రోజాపై సెటైర్లు వేసిన లోకేష్.. అసలు రోజా కు దావోస్ కు జ్యూరిచ్ కు తేడా తెలియదు అని ఎద్దేవా చేశారు.. రెడ్ బుక్ కోసం ఎందుకు వైసీపీ నాయకులు భయపడుతున్నారని ప్రశ్నించారు.. ఇక, విశాఖలో 90 రోజులలో టీసీఎస్ ను ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు..

# అమెజాన్... ఇలాగైతే ఎలా...?

(మొదటి పేజి తరువాయి)

మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు కానీ, లేదా యూపీఐ సమాచారం కానీ ఎంటర్ చేస్తే సరిపోతుందని పేర్కొన్నారు. కానీ, కాలపరిమితి ముగిసిపోయిన గిఫ్ట్ కార్డ్ నుంచి డబ్బులు వెనక్కి తీసుకోవడమే అసలు సమస్య అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గిఫ్ట్ కార్డులో డబ్బు జమ చేయడానికి మాత్రం ఎక్కడా కష్టపడాల్సిన అవసరం లేదని, కానీ కాలం చెల్లిన గిఫ్ట్ కార్డు నుంచి డబ్బు రికవరీ చేయడం మాత్రం అత్యంత కష్టమైన ప్రక్రియ అని అభిప్రాయపడ్డారు. యూజర్లు కస్టమర్ కేర్ ను కాంటాక్ట్ చేయాలి... వారి పరిస్థితిని వివరించాలి... ఆ తర్వాత ఎంతో సంక్లిష్టమైన సుదీర్ఘమైన ప్రక్రియను పూర్తి చేయాలి అని పవన్ వివరించారు. "కాలపరిమితి ముగిసిన గిఫ్ట్ కార్డు నుంచి డబ్బును వెనక్కి తీసుకునే ప్రక్రియ ఎందుకు సులభంగా,




సరళతరంగా ఉండకూడదు? గిఫ్ట్ కార్డులో మనం ఉపయోగించుకోకుండా ఉన్న బ్యాలెన్స్ ఆటోమేటిగ్గా మన ప్రధాన ఖాతాలోకి గానీ, అమెజాన్ అకౌంట్ కు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాలోకి గానీ ట్రాన్స్‌ఫర్ అయితే బాగుంటుంది. తద్వారా ఎంతో సమయం ఆదా అవడమే కాదు... యూజర్లు తమ గిఫ్ట్ కార్డుల్లోని నగదును కోల్పోకుండా ఉంటారు. ఈ-కామర్స్ వేదికలు తప్పనిసరిగా సులభతరమైన, పారదర్శకమైన, న్యాయమైన విధానాలను తీసుకురావాలి. యూజర్లకు కష్టం కలిగించని రీతిలో పరిష్కార మార్గాలు ఉంటే కోట్లాది మంది యూజర్లలో ఈ-కామర్స్ పోర్టళ్లపై నమ్మకాన్ని పెంచుతుంది. అందుకే, కోట్లాది మంది యూజర్లు ఎదుర్కొంటున్న గిఫ్ట్ కార్డుల సమస్యను పరిష్కరించేందుకు సులువైన మార్గాన్ని అన్వేషించాలని అమెజాన్ ను కోరుతున్నా" అంటూ పవన్ తన వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు.

అంతేకాదు, తన పోస్టుకు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా ట్యాగ్ చేశారు.

# నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలకు తొత్తుగా మారిన కూటమి ప్రభుత్వం

- కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఆత్మహత్యలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు
- ఫీజుల పేరుతో విద్యార్థుల ప్రాణాలను బలి కోరుతున్న కార్పొరేట్ విద్యా సంస్థలు

**కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)** నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలకు తొత్తుగా మారిన కూటమి ప్రభుత్వం అని పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఏఐడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు హరీష్ కుమార్, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి బి.మహేంద్ర బాబు అన్నారు.సోమవారం స్థానిక కర్నూల్ నగరం గౌరీ గోపాల్ నుండి కలెక్టరెట్ వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం ముందు ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య కళాశాలలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని తీవ్రమైన వేధింపులు గురిచేస్తూ, ర్యాంకుల కోసం విద్యార్థుల మధ్య తారతమ్యాలు సృష్టిస్తూ విద్యార్థుల మరణాలకు కారణమైన కార్పొరేట్ విద్యా సంస్థల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో పరీక్షలు దగ్గర వస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ నారాయణ, చైతన్య, కళాశాలలో ఫీజులు చెల్లించాలని వేధింపులు గురిచేయడం వలన విజయవాడలో చైతన్య గోశాల క్యాంపస్, గోసలైట్,అనంతపురం నారాయణ కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని తరగతి గది ముందు నిలబెట్టడంతో విద్యార్థి మనస్తాపానికి గురై అక్కడికక్కడే మూడో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు




ఆత్మహత్యలు చేసుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విద్యాసంస్థల తొత్తుగా మారి ఫీజులు దోపిడీకి కారణమవుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. గతంలో ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ గారు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు చనిపోతున్నారని అన్నారు. నేడు విద్యార్థులు చనిపోతున్న ఎందుకు మాట్లాడటం లేదు అన్నారు. అదేవిధంగా ఆత్మహత్యలపై గతంలో టిడిపి ప్రభుత్వం ప్రొఫెసర్ నీరద రెడ్డి కమిషన్ వేసింది. కానీ సిఫారసులను అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యా మండలి కమిషనర్ స్పందించి నారాయణ చైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఘటనలకు కారణమైన విద్యాసంస్థలను సీజ్ చేయాలని, యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మరణించిన విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు అఖండ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప,ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు నాగార్జున,ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభి, సహాయ కార్యదర్శి కుమార్,ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి, ఎస్ఎఫ్ఐ జిల్లా పిఎస్ఎన్ కన్వీనర్ అమర్,ఎస్ఎఫ్ఐ నగర నాయకులు అబ్బు, నాయకులు మనోహర్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# పారుమంచాల టర్నింగ్ వద్ద యూటర్న్ నియమించాలి

నంద్యాల- ప్రతినిధి జనవరి 27 ( రిపబ్లిక్ న్యూస్) నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం పారుమంచాల టర్నింగ్ వద్ద యు యూటర్న్ నియమించాలని సోమవారం రోజు పారుమంచాల తుడిచెర్లఇవిధగ్రామ ప్రజలతో టిడిపి యువ నాయకులు మాధవరం దేవ సహాయం .తూడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి .సిపిఎం మండల కన్వీనర్ ఎం కర్ణ .టిడిపి సీనియర్ నాయకులు టి రసూల్ కలీముల్లా .గ్రామ ప్రజలతో కలిసిపారుమంచాల టర్నింగ్ హైవేవద్ద రోడ్డుపై రాస్తరోక నిర్వహించారు .రాకపోక వాహనాలకు అంతరాయం కలిగిందని జూపాడు బంగ్లా మండలం ఎస్సై లక్ష్మినారాయణ తన సిబ్బందితో వచ్చి సమస్య అడగగా టిడిపి యువ నాయకులు మాధవరం దేవసహాయం తుడిచెర్ల సర్పంచ్ బాల మద్దిలేటి



సిపిఎం మండల కన్వీనర్ ఎం కర్ణ టిడిపి సీనియర్ నాయకులు రసూలు.కలీముల్లా . బిజెపి.రామచంద్రుడు మాట్లాడుతూ ఎన్ హెచ్ హైవే 340 సి .రహదారి పారుమంచాల టర్నింగ్ వద్ద యూటర్న్ లేకుంటే నిత్యం పారుమంచాలవెలుగోడు నంద్యాల వైపు వెళ్లే వాహనాలు ప్రయాణికులు జూపాడు బంగ్లా లోకి వెళ్లి తిరిగి రిటర్న్ మూడు కిలోమీటర్లు రావాల్సి వస్తదని అందుకు వీటిని దృష్టిలో ఉంచుకొని పారుమంచాల టర్నింగ్ వద్ద యూటర్న్ నియమించాలని ఈ రాస్తారో క నిర్వహించడం జరుగుతుందని ఈ సమస్య స్థానిక నందికొట్కూర్ ఎమ్మెల్యే జయ సూర్య వారికి అదేవిధంగా నంద్యాల జిల్లా కలెక్టర్ ఎన్ హెచ్ 340 సి. పి డి వారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని.ఎస్సై లక్ష్మీనారాయణ వివరించారు .వెంటనే ఎస్సై లక్ష్మి నారాయణ హైవే కు సంబంధించిన సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చి రాస్తారోక విరమింప చేశారు అందుకు ఎస్సై లక్ష్మి నారాయణ సార్ గారికి అందరూ ధన్యవాదాలు తెలియజేశారు . కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు శ్రీనివాసులు. లోకా రెడ్డి శ్రీను .నారాయణ .రవి ప్రకాష్ .. రాజు.ఆటో కార్మికులు గ్రామ ప్రజలు సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) అఖిల భారత ప్రజాతంత్ర మహిలా సంఘం (%ూ×ణఔూ%) దేశ వ్యాప్తంగా తమ ఆందోళనను రాష్ట్ర పతికి ప్రధానికి తెలియ చేస్తున్నది. మన రాష్ట్రంలో తగు చర్యలు తీసుకోవాలని కొరుతున్నాము.దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వలన ప్రజల జీవనం పై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ పరిస్థితులు మహిళలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. మహిళలు కేవలం కార్మికులు,కర్షకులు గానే కాకుండా కుటుంబ బాధ్యతలు నిర్వహించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక విధానాలు మరియు నియంత్రణలో పెనుమార్పులు పేద ప్రజలపై ఒత్తిడిని మరింత తీవ్రతరం చేశాయి. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (CPI) మరియు హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ (WPI)ల్లో నమోదైన పెరుగుదల ఈ పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. ముఖ్యంగా, ఆహార ఉత్పత్తులు, పెట్రోల్, గ్యాస్ వంటి అవసరమైన వస్తువుల ధరల పెరుగుదల వల్ల కుటుంబ ఖర్చులు సాధారణ ప్రజల ఆదాయాలను మించుతున్నాయి .జీఎస్టీ పేరుతో భారాలు మరింత పెంచారు.



### అందువల్ల, మా ప్రధాన డిమాండ్లు:

1. అవసరమైన సరుకులను తక్కువ ధరలకు అందించుట:
ప్రభుత్వ పౌర సరఫరా వ్యవస్థ ద్వారా ఆహారధాన్యాలు మరియు ఇతర నిత్యావసర వస్తువులను తక్కవధరలకు (రైతుల దగ్గర కొన్న ధరలకు) అందుబాటులో ఉంచాలి.
నిల్వదారులపై నియంత్రణ మరియు అధిక ధరలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

2. ఉపాధి హామీ:
MNREGAపని రోజుల సంఖ్యను 200 రోజులకు పెంచి, కనీస వేతనాలను హామీని అమలు చేయాలి.

3. ఆరోగ్య రంగం:
ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు సబ్సిడీలను కొనసాగించాలి.ఆరోగ్యశ్రీ సేవలు కు నిధులు ఇవ్వాలి.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు మెరుగు చేయాలి.

4. విద్య:
విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి.బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

5. మహిళా స్వయం సహాయక బృందాలు:
బ్యాంకుల ద్వారా మహిళా స్వయం సహాయక బృందాలకు రుణాలను సులభతరం చేయాలి. పొదుపు డబ్బుల పై బ్యాంకు ల అక్రమ ఆంక్షలను తొలగించాలి. అధిక ధరల నియంత్రణ కోసం మరియు ప్రజలపై భారాలు తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానం మేరకు కందిపప్పు,వంటనూనె తక్షణం అందరికీ అందించాలి. నగదు బదిలీ కాకుండా వాగ్దానం మేరకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాలి. రేషన్ కార్డు ల లో పేర్లు తొలిగించి కొత్త కార్డులు ఇవ్వనందున చాలా సమస్యలు ఎదుర్కుంటున్నారు. కార్డుల లో అవసరమైన మార్పులు చేయాలి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధరల నియంత్రణకు మరియు పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకునేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఈ సమస్యపై మీ తక్షణ దృష్టిని మరియు కఠిన చర్యలను ఆశిస్తున్నాము. అనంతరం జిల్లా కలెక్టరు వినతిపత్రం అందజేయడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ మీరు ఇచ్చిన విన్నపం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు,. అరుణ, పద్మ,.ధనలక్ష్మి, సూజాత,వేణి,శేఖన్, పాల్గొన్నారు.

# ఎలక్ట్రిషియన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..: పాల్ రాజ్



కర్నూలు ప్రతినిధి జనవరి 27(రిపబ్లిక్ న్యూస్) నేషనల్ ఎలక్ట్రిషియన్ డే ను కర్నూలు లో ఎలక్ట్రిషియన్ కార్మికులు ఘనంగా నిర్వహించారు. నగరంలోని జిల్లా ఎలక్ట్రిషియన్ కార్యాలయం ముందు ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పౌల్ రాజ్ జెండా ను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిషన్ బల్బును కనిపెట్టిన రోజన ఎలక్ట్రిషియన్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. కర్నూలు లో గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పౌల్ రాజ్ తెలిపారు. లేబర్ కార్డు ఉన్న కార్మికులకు గతంలో సంక్షేమ పథకాలు అమలు అయ్యేవని గత ప్రభుత్వం లో అవి రద్దు చేశారని ప్రస్తుత ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు.ఎలక్ట్రిషియన్ ల కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఎలక్ట్రిషియన్ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఈకార్యక్రమంలో పౌల్ రాజ్,చక్రపాణి, మద్దిలేటి, పెద్దిరెడ్డి, సయ్యద్ బాబా, కసీం సాహేబ్, జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్న కుటుంబాన్ని ఆదుకోవాలి.

### ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి డిమాండ్

**కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్నను హత్య చేయడం దారుణం అని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షుడు శివయ్య అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్న హత్యను ఖండిస్తూ ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం,రాష్ట్ర అధ్యక్షులు గంటా రామకృష్ణ పైడి ఆదేశాల



మేరకు భాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని దీనితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ లపై దాడులను, రాజకీయ వేధింపులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ పీ. రంజిత్ బాషకు స్పందన కార్యక్రమంలో శివయ్య వినతి పత్రం అందించారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి భాదిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారని శివయ్య తెలిపారు. మృతుడు ఈరన్న కుటుంబ సభ్యుల్లో అర్హులైన ఒకరికి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు.

# అన్న క్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



**కర్నూలు ప్రతినిధి జనవరి 27(రిపబ్లిక్ న్యూస్)** నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సూచించారు. సోమవారం వై.జంక్షన్ సమీపంలోని పరిమళ నగర్ అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. .అన్నక్యాంటీన్ల వద్ద ప్రతిరోజూ శుభ్రత పనులు చేపట్టాలని, పరిసరాల్లో మొక్కలు పెంచాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మూడు పూటలా పేదలకు ఆహారం అందించాలని, మెనూ తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు.



# బీడీ వర్కర్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

### ఆవాజ్ కమిటీ డిమాండ్



కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) బీడీ వర్కర్స్ కాలనీలో సీ సీ రోడ్డు ,వేయాలని కాలువలు నిర్మించి ,మౌలిక వసతు ఆలు కల్పించాలని, ఆవాజ్ నగర కార్యదర్శి ఎస్ ఎం డి షరీఫ్ , ఆవాజ్ సహాయ కార్యదర్శి, ఇంతియాజ్, ఆవాజ్ ట్రెజరీ ఇలియాజ్,లు కలిసి నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రా బాబు ను కోరారు.కర్నూలు నగరంలోని, 19వ వార్డు, జోహారాపురంలోని బీడీ వర్కర్స్ కాలనీ నందు ,మౌలిక వసతులు కల్పించాలని సోమవారం రోజున, నగరపాలక సంస్థ కమిషనర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. గత 10, 15 సంవత్సరాల నుంచి ఈ కాలనీ ఏర్పడినప్పటికీ ,ఇక్కడ సరైన మౌలిక వసతులు లేవని కనీసం కాలువలు గాని సీసీ రోడ్లు గాని లేవని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు స్పందిస్తూ వీలైనంత త్వరలో మీ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, గౌస్ బాషా,అక్బర్ అలీ, షాకీర్ రియాజ్ భాషా,సయిూద్అహమద్, చోటు భాయ్,ఎం డి నబి, అబ్దుల్ రసూల్ ,అన్వర్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల నుంచి ఆదోని పట్టణానికి వస్తున్న విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సులు నడపాలి ....DSF డిమాండ్



**ఆదోని:: ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)** సబ్ కలెక్టర్ మౌర్య భరోద్వాజ్ DSF విద్యార్థి సంఘం వినతి పత్రం ఇవ్వడం జరిగింది DSF జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ నవీన్ మాట్లాడుతూ.పల్లెల నుంచి ఆదోని పట్టణానికి చాలామంది విద్యార్థులు చదువుకోడానికి వస్తున్నారు. విద్యార్థులకు మాత్రం, సమయానికి బస్సు రావడం లేదని విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. అలాగే గతంలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా కూడా లాభం లేకపోయింది... దాదాపుగా ఆదోని చుట్టుపక్కల పల్లెలో నుంచి వస్తున్నారు విద్యార్థులు , కాబట్టి ఇప్పటికైనా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సమయానికి బస్సు నడపాలని అధికారులను కోరుతున్నాము. కొనసాగితే పల్లెల నుంచి వస్తున్న విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని మాట్లాడటం జరుగుతుందని తెలిపారు.

## ఉత్తమ బిఎల్వోకు కమిషనర్ అభినందనలు



కర్నూలుబీ ప్రతినిధి జనవరి27( రిపబ్లిక్ న్యూస్) కర్నూలు నియోజకవర్గంలో బూత్ స్థాయిలో అత్యుత్తమ సేవలు అందించి, ఈ నెల 25న ఓటర్ల దినోత్సవం నాడు విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులచే ప్రశంస పత్రం అందుకున్న 133వ పోలింగ్ కేంద్రం బిఎల్వో వినుకొండ ఈరమ్మను కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అభినందించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్‌ను ఈరమ్మ కలిసి, తాను అందుకున్న ప్రశంస పత్రం, రూ.5,000/- నగదు, జ్ఞాపిక చూపించారు. సేవలను అభినందించిన కమిషనర్, ప్రతిభకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, సూపరింటెండెంట్ సుబ్బన్న, క్లర్క్ జి.ఎం. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రాచరికం సినిమా ను ఆదరించండి



కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) రాచరికం చిత్ర బృందం కర్నూలులో సందడి చేశారు. ఈనెల 31న సినిమా విడుదల సందర్భంగా రాచరికం సినిమా హీరో హీరోయిన్లు కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద సినిమా ప్రమోషన్ లో పాల్గొన్నారు. హీరో విజయ శంకర్, హీరోయిన్ అప్సర రాణిని చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. రాయలసీమ నేపథ్యంలో రాచరికం సినిమా ఉందని ప్రేక్షకులకు తప్పక నచ్చుతుందని హీరో తెలిపారు. సినిమా ను ఆదరించాలని హీరోయిన్ అప్సర రాణి తెలిపారు. ఈసందర్భంగా సినిమా డైలాగ్ ను ఆమె చెప్పారు.రాచరికం సినిమా కు దర్శకుడు సురేష్ లంకలపల్లి, ప్రొడ్యూసర్ ఈశ్వర్.

## పాములపాడు లో బస్టాండ్ కట్టాలి



**పాములపాడు, జనవరి 27 ,రిపబ్లిక్ న్యూస్ :** పాములపాడు మండల హెడ్ క్వార్టర్లో బస్టాండ్ కట్టాలని మండల తహసిల్దార్ శ్రీమతి సుభద్రమ్మకు, డిప్యూటీ తాసిల్దారు పఠాన్ బాబుకు జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు అర్జీ ఇచ్చారు, పాములపాడు మండలంలోని 20 గ్రామాల నుండి ఆఫీస్ పనిమీద మహిళలు , వృద్ధులు ఇతర ప్రజలు వస్తుంటారు, బస్టాండ్ లేక బాత్రూంలు లేక నానా అవస్థలు మహిళలు పడుతున్నారు, కావున పాములపాడు లో బస్టాండ్ అవసరం ఉన్నదని ఆర్టిసి అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు స్పందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు అబ్రహం, కెవిపిఎస్ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 48వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) ఎస్ఎఫ్ఐ 48వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో కరపతాలను ఎస్ఎఫ్ఐ జిల్లా బృందం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా మాట్లాడుతూ ఫిబ్రవరి 15 ఆదోనిలో 48వ జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు ప్రధానంగా రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు విద్యారంగం పైన పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని దానికి నిదర్శనమే కర్నూలు జిల్లా అక్షరాస్యతలో వెనుకబాటుకు ఒక ఉదాహరణని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లా లో విద్యాభివృద్ధి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని వారన్నారు . ప్రభుత్వాలు మారుతున్న కర్నూలు జిల్లా లో ఉన్న విద్యార్థుల పరిస్థితి మాత్రం ఏమాత్రం మారడం లేదని ఇంకా వెనుకబాటుకు గురవుతున్నారని అన్నారు ప్రతి మండల కేంద్రాల్లో పోస్ట్ మెట్రిక్ ప్రీమెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఆదోని లో మెడికల్ కాలేజ్ ను వెంటనే ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించాలని సంక్షేమ హాస్టల్లో ఉన్న మౌలిక వసతులు కల్పించి ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3000 కి పెంచాలని జిల్లాలో ఉన్న యూనివర్సిటీల కు నిధులు కేటాయించి ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేసి యూనివర్సిటీల అభివృద్ధికి దోహదపడాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు సాయి ఉదయ్ రవి తదితరులు పాల్గొన్నారు

# విశాఖ పాల డైరీ యాజమాన్యం అవినీతి అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ తక్షణమే జరిపించాలి.



కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) విశాఖ పాల డైరీ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే వెంకటేశులు జి రామకృష్ణ డిమాండ్ చేశారు . ఈరోజు ప్రజాదర్బార్లో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి జిల్లా నాయకులు నన్నూరు మధుసూదన్ కలెక్టర్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే వెంకటేశులు జి రామకృష్ణ మాట్లాడుతూ విశాఖపట్నం పాల డైరీ ప్రభుత్వ సహకారంతో పాల రైతుల త్యాగం సిబ్బంది చేసిన కృషి తో లక్షల రూపాయలతో 1973 వ సంవత్సరంలో ప్రారంభమైన విశాఖ డైరీ ఆస్తులు నేడు వేల కోట్లకు చేరిందని వారు తెలియజేశారు 2024 నుండి ఆవు పాల సేకరణ ధర లీటరు 35 రూపాయలు నుండి 31 అనగా నాలుగు రూపాయలు తగ్గించారు డైరీ యాజమాన్యం తగ్గించిన ఆవుపాల సేకరణ ధరను పెంచాలని కోరుతూ పాల రైతులు అనేక రూపాలలో తమ నిరసనను వ్యక్తం చేశారు. పాల సేకరణ కేంద్రాల ముందు చిల్లింగ్ సెంటర్ల ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనలు ధర్నాలు చేశారు. చివరికి విశాఖ డైరీ పరిపాలన భవనాన్ని ముట్టడించి తమ నిరసనను వ్యక్తం చేశారు. వందల కోట్ల సహకార విశాఖ డైరీ ఆస్తులను ప్రైవేటు ఆస్తులుగా మార్చుకోవడం సేకరణ ధర తగ్గించి పాల రైతులకు నష్టం చేయడం విచ్చలవిడిగా విశాఖ డైరీ ఆస్తులను కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న ట్రస్టు కు బదిలీ చేయడం చాలా దుర్మార్గమైనటువంటి చర్యని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం పార్వతీపురం విజయనగరం అనకాపల్లి జిల్లాలతో పాటు విశాఖపట్నం అర్బన్ జిల్లా డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాకినాడ జిల్లాలో సుమారు మూడు లక్షల 85 వేల రైతుల నుండి రోజుకు 9 లక్షల లీటర్లు ఆవు గేదెపాలను విశాఖ డైరీ రోజు సేకరిస్తున్నది వారు తెలిపారు .ఏడు జిల్లాల్లో 6720 గ్రామాలలో పాలసేకరణ జరుగుతున్నది. ఇటువంటి డైరీని ప్రైవేటు యాజమాన్యం కిందికి తీసుకుపోవడం పాల రైతులకు అన్యాయం చేయడం దీనిపై శాసనసభ కమిటీ విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. పాల రైతులు భయాందోళనకు గురవుతున్నారు కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని విశాఖ డైరీ యాజమాన్యం అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి అక్రమాలను అరికట్టి విశాఖ డైరీ కంపెనీ చట్టం నుండి సహకార చట్టం పరిధిలోకి తీసుకురావాలని బాల ధరను పెంచాలని విజ్ఞాపన చేశారు తక్షణమే గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చన్న నాయుడు మేము చేస్తున్న విజ్ఞాపనను పంపి రైతులకు న్యాయం చేయాలన కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పాల రైతులను సమాయత్తం చేస్తామని హెచ్చరించారు.

# పన్ను ఎక్కువ అభివృద్ధి తక్కువ

## : జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యం ఆవేదన.




కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) ప్రపంచంలో భారత దేశంలో వసూలు చేస్తున్నంత జిఎస్టి మరో దేశంలో చేయడం లేదని జనత ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అయిన మీడియాతో మాట్లాడుతూ పన్నులతో పాటు జీఎస్టీ కట్టడం విడ్డూరంగా ఉందని, ఒక జీవిత బీమా చేయించుకోవాలన్నా జిఎస్టి కట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు .ఉన్నవాడికి పన్ను రాయితీ లేనివాడికి పనుపోటు, జీఎస్టీ పోటు ఉందని ఆయన విమర్శించారు. భారతదేశంలో వసూలు చేస్తున్న పన్నులు జీఎస్టీ ఆ డబ్బులు తో ఎంతో అభివృద్ధి చేయవచ్చని ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఆయన తెలిపారు . భారతదేశంలో ఎంతో మంది పారిశ్రామికవేత్తలు పన్ను రాయితీ కల్పిస్తున్నారని కానీ ఉద్యోగులకు మాత్రం రాయితీ కల్పించడంలో విఫలం చెందుతున్నారన్నారు. ఒక వస్తువు కొంటే ఇంక్లూడింగ్ ఆఫ్ ఆల్ టాక్సెస్ అంటే ఎమ్మార్పీ మరి దీంతోపాటు జీఎస్టీ ఎందుకు కట్టాలని అనే ప్రశ్నించారు. జీఎస్టీ అంటే గుడ్ సింపుల్ ట్యాక్స్ అని 2017లో ప్రధాని మోదీ చెప్పిన మాట ఈరోజు సామాన్యులకు ఒక తూటగా మారింది అన్నారు. వన్నేషన్ వన్ ఎలక్షన్ స్థానంలో వన్ నేషన్ వన్ టాక్స్ ఎందుకు ప్రవేశపెట్టకూడదని ఆయన ప్రశ్నించారు . భారతదేశంలో ఎంతమంది పారిశ్రామికవేత్తలు వస్తున్న ఆదాయం ఎంత వాళ్లు చెల్లిస్తున్న పన్నులు ఎంత ఒక్కసారి పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. పారిశ్రామికవేత్తలకు పన్ను రాయితీ కల్పిస్తున్న తరుణంలో సామాన్యుడు ఒక భీమా చేయించుకోవడానికి కూడా జీఎస్టీ కట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు . ఇదేనా ప్రజాస్వామ్యంలో సామాన్యుడు బతుకుతున్న దుస్థితిని ,ఒక్కసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు ప్రభుత్వం వెంటనే జీవిత బీమా చేయించుకున్న వాళ్లకు సొంత ఇల్లు కట్టుకున్న వారికి జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి భారతదేశంలో జిఎస్టి విధానాన్ని రద్దు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఎంఆర్పి తోనే సామాన్య పేదవాళ్లు ఉన్నవాళ్లు పన్నులు చెల్లించుకుంటారని మళ్లీ జీఎస్టీ పేరుతో డబ్బులు వసూలు చేయడం మానుకోవాలన్నారు. భారతదేశంలో ఎంతో మంది బడా పారిశ్రామికవేత్తలు బ్యాంకు రుణాలను చెల్లించకుండా ఎగవేత దారులను అదుపులో తీసుకొని వాళ్ల ఆస్తులను జప్తు చేసి బ్యాంకులను ఆరోగ్యవంతుగా చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం పొందిన ఇంటి స్థలాలు తక్షణమే పేదలకు ఇవ్వాలి- సిపిఐ



**కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు 11 గంటలకు దిన్నే దేవరపాడు గ్రామ సచివాలయం ముందుసిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి సి మహేష్ ముఖ్య అతిథిగా హాజరైనరు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించింది పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దిన్నదేవరపాడు గ్రామపంచాయతీ అయినటువంటీ వెంగన్న బావి లోనే అంబేద్కర్ నగర్ వాసులకు ఇంటి స్థలం కోసం ఈరోజు గ్రామ సచివాలయం ముందు ధర్నా చేయడం జరిగినది, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇండ్ల స్థలాలు కొరకు మూడు సెంట్లు నగరాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని ఆనాడు పేదలకు చెప్పి ఓట్లు వేయించుకోవడం జరిగినది దాంట్లో భాగంగానే ఈమధ్య భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా రెండు దఫాలు నవంబరు 8వ తారీకు నుండి 18 తారీకు దాకా ఒక దప జనవరి రెండో తేదీ నుండి పదో తేదీ దాకా రెండవ దప ఇళ్ల స్థలాల కోసం ఆందోళన చేయడం జరిగినది అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య జరిగిన క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మూడుసెంట్లు ఇంటి స్థలం ఇస్తామని పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు పంపిస్తామని క్యాబినెట్ తీర్మానం చేయడం జరిగినది, తీర్మానాన్ని తక్షణమే అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాల్గొన్న ఏపీ మహిళా సమైక్య నగర కార్యదర్శి భారతి మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో రాష్ట్ర ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించడం జరిగినది తక్షణమే మహిళల పేరు మీద ఎలాంటి షరతులు లేనటువంటి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు బిసన్న నగర నాయకులు మాణిక్యం రాముడు ఇండ్ల స్థలాల బాధితుల కమిటీ కన్వీనర్ లక్ష్మమ్మ మునెమ్మ రబియా రాణి మరియు మహిళలు అధిక సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన సోమేశ్వరి కుటుంబాన్ని ఆదుకోవాలి : డివైఎఫ్ఐ సిఐటియు



కర్నూలు ప్రతినిధి జనవరి 27(రిపబ్లిక్ న్యూస్) రోడ్డు ప్రమాదంలో మరణించిన సోమేశ్వరి కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పీఎస్ రాధాకృష్ణ కర్నూలు మండల అధ్యక్షుడు పిబి.హుస్సేనయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ మండల కార్యదర్శి ప్రకాష్ ఈరోజు కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన ప్రజా పరిష్కార వేదికలో కలెక్టర్ రంజిత్ భాష గారికి వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. కర్నూలు మండలం ఉల్చాల గ్రామ నివాసి అయినా డి.సోమేశ్వరి (వయసు 28)ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని గైనిక్ వార్డు నందు ఆరోగ్యశ్రీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా రెండు సంవత్సరాలు నుండి పనిచేస్తుందని అన్నారు.ఎప్పటిలాగానే విధులు నిర్వహించుకుని రాత్రి డ్యూటీ చేసి తన నివాస ప్రాంతమైన ఉల్చాల గ్రామానికి వెళుతుండగా 23-1-2025 ఉదయం 9 గంటలకు ఉల్చాలా రహదారిలో ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించింది అని తెలియజేశారు. సోమేశ్వరికి ఇద్దరు కుమారులు డి.రోహిత్ (ఐదు సంవత్సరములు) డి.వరుణ్ తేజ (మూడు సంవత్సరాలు) ఉన్నారని అన్నారు. భర్త శివకుమార్ ఎంబీఏ వరకు చదువుకుని కర్నూల్ నగరంలోని ప్రైవేట్ షాపింగ్ మాల్ లో పనిచేస్తున్నారని తెలియజేశారు. సోమేశ్వరి కుటుంబం పేద కుటుంబమని ఆమె వేతనం ద్వారానే కుటుంబం గడిచేదని కుటుంబ సభ్యులు ఆవేదన చెందినట్లు తెలియజేశారు.పిల్లల భవిష్యత్తు కోసం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని వారి జీవనోపాధి కోసం భర్త శివకుమార్ ఉపాధి చూపించాలని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ స్పందిస్తూ కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తామని ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉపాధి పనులు కల్పించి, వలసలను నివారించాలి

## కలబండి.అంకన్న (మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు).

పాములపాడు జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడులోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు వెంటనే పనులు కల్పించి, వలసలను నివారించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న మాట్లాడుతూ ఈ సంవత్సరము కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు, వలస కార్మికులకు ఎటువంటి ఉపాధి పనులు కల్పించకపోవడంతో ఈ సంవత్సరము ఎన్నడూ లేని విధంగా,విపరీతంగా పిల్లా,పాపలతో సహా కుటుంబాలు, కుటుంబాలు వలసలు పోతున్నారన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న పేదరిక నిర్మూలన కోసం, వలస కార్మికుల పునరావసం కొరకు గతంలో కొన్ని ప్రభుత్వాలు కొన్ని పథకాలు అమలు చేసి కృషి చేయడం జరిగిందని అన్నారు. అందులో ముఖ్యంగా దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గరీబీ హటావో పథకాన్ని అమలు చేసి ఎస్సీ,ఎస్టీల కోసం ఇంటి స్థలాలు ఇచ్చి, బిల్డింగ్ లు కట్టించడం జరిగింది. ఉపాధి కొరకు సబ్సిడీ లోన్లు అన్ని కార్పొరేషన్లకు ఇవ్వడం జరిగింది. ప్రధాని మన్మోహన్ సింగ్ ఉన్న కాలంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కు ప్రత్యేక నిధులు కేటాయించి పేదల కాలనీలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద ప్రజల, కార్మికుల వలసలను నివారించడానికి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 2005 సంవత్సరంలో లాంఛనంగా ప్రారంభించి, ఉపాధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీని కారణంగా ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం వందరోజుల ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించేవారని అన్నారు. ఉపాధి పనుల కోసం గ్రామపంచాయతీలో ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే, ప్రభుత్వం 15 రోజులలోపు పనులు కల్పించాలని లేనిపక్షంలో వారికి కూలీలో సగం వేతనం చెల్లించాలని చట్టం-2005 కూడా చేయడం జరిగిందన్నారు. గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న పోయిన వైసిపి ప్రభుత్వం, ఇప్పటి కూటమి (టిడిపి, జనసేన,బిజెపి) ప్రభుత్వం పేదరిక నిర్మూలన, వలస కార్మికుల అభివృద్ధి గాలికి వదిలేసిందన్నారు. ఈ కారణంగా 2019 కరోనా సమయంలో









చాలామంది వలస కార్మికులు, పేదలు పనులు లేక ఆకలి చావులు చనిపోవడం జరిగిందని, అప్పట్లో లాక్ డౌన్ పెట్టడం వలన సొంత గ్రామాలకు పోవడానికి వాహనాలు లేక, రైల్వే పట్టాలపై నడిచివస్తూ రైళ్ల కింద, రోడ్లపై నడుస్తూ యాక్సిడెంట్లలో చాలామంది చనిపోవడం ఎంతో ఆవేదన కలిగిస్తున్న బాధాకరమైన సంఘటనలు అన్నారు. ఇప్పుడున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులు పెట్టకపోవడంతో, కార్మిక శాఖకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో, స్వయం ఉపాధి కొరకు నిరుద్యోగులకు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ లోన్స్ ఇవ్వకపోవడంతో గతంలో ఎప్పుడు లేని విధంగా గత రెండు నెలలుగా చాలామంది పనుల కొరకు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారితోపాటు చదువుకునే పిల్లలను తల్లిదండ్రులు వెంట తీసుకుపోయి, వివిధ పనులలో పెట్టడం వలన బాల కార్మికులుగా మారుతున్నారని అన్నారు. ఈ విధంగా వలసలు పోవడం వలన గ్రామాలు ఖాళీ అయి నిర్మాణస్యంగా మారుతున్నాయన్నారు. కేవలము ఇండ్ల దగ్గర ఎటువంటి పని చేయలేని వృద్ధులు, వికలాంగులు మాత్రమే మిగులుతున్నారన్నారు. మా ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో ఎన్నడు లేని విధంగా కోడుమూరు, ఆదోని,ఆలూరు, మంత్రాలయం, డోన్,అస్పరి,వంటి కరువు ప్రాంతాల నుండి ఎక్కువగా గుంటూరు,ప్రకాశం జిల్లా, ఒంగోలు వంటి ప్రాంతాలకు వెళుతున్నారని, ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం ఎక్కువ వెళ్తున్నారన్నారు. కనుక వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సర్వే చేసి, ఎవరైతే వలస కార్మికులు ఉన్నారో, ఎవరైతే పేదలు ఉన్నారో వారందరికీ ఉపాధి హామీ పనులు- అభివృద్ధి పనులు కల్పించాలని, నిరుద్యోగులకు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పాములపాడు మండల అధ్యక్షుడు డి.శ్రీకాంత్, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎవరికీ అవసరంలేని ప్రాంతంలో స్థానిక ప్రజలకు తెలియకుండా నివాస భవనాలపై 60 అడుగుల రోడ్డా..?

**రూపాయి రూపాయి కూడ బెట్టుకొని 20,30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇండ్ల కూలగొడతారా..?**

**కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లి న్యూస్)** ఎవరికి అవసరం లేని ప్రాంతంలో దాదాపు రెండు కిలోమీటర్ల మేర నివాస భవనాలపై మంజూరైన 60 అడుగుల రోడ్డును రద్దు చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు కే వరప్రసాద్, జి పుల్లారెడ్డి నగరపాలక సమస్త కమిషనర్ ను కోరారు . 5 కాలనీల నివాస భవనాలపై మంజూరైన 60 అడుగుల రోడ్డును వెంటనే రద్దు చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమనగర్,లక్ష్మి కాలనీ, పోస్టల్ కాలనీ,కోట్ల నగర్,బాలాజీ నగర్ లలో రూపాయి రూపాయి కూడ బెట్టుకొని 20, 30 ఏళ్ల క్రితం పేద మధ్యతరగతి ప్రజలు ఇల్లు నిర్మించుకున్నారన్నారన్నారు. 5 కాలనీలలో రోడ్లు




భవనాల ఫోటోలను కమిషనర్ గారికి చూపించారు. ఈ ప్రాంతంలో జనసంచారం కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు.60 అడుగుల రోడ్డు ఎవరికి ఉపయోగపడదని, ఉదయం సాయంత్రం మినహా మిగతా సమయంలో గంటకు 10 మంది కూడా ఆ రోడ్లపై తిరిగే పరిస్థితి లేదన్నారు. గతంలో ఉన్న 40, 60 అడుగుల రోడ్లను కాపాడలేక అవసరంలేని నివాస ప్రాంతాలపై 60 అడుగుల రోడ్డును ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు.




గతేడాది ఫిబ్రవరిలో మంజూరైన 60 అడుగుల జీవోను రద్దు చేయాలని కమిషనర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఇ వి రమణయ్య,రెడ్డి శేఖర్ రెడ్డి,మహబూబ్ బాషా, రాజేశ్వర్ రెడ్డి,మహమ్మద్ యూనుస్, వెంకటేశ్వర్లు,రమణ గౌడ్,అన్వర్ భాష, లక్ష్మీనారాయణ,హరి కిషన్,సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

## రోడ్డు భద్రత సదస్సులో డిటిసి శాంతకుమారి

కర్నూలు ప్రతినిధి జనవరి 27(రిపబ్లిక్ న్యూస్) ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కర్నూలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ (డిటిసి) అన్నారు. సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 36వ రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సును కర్నూలు పోలీసులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ దేశంలో అత్యధిక ప్రమాదాలు అతివేగం వల్ల జరుగుతున్నాయన్నారు. ఏడాదికి సుమారు 1,50,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారన్నారు. ఇందులో 44 శాతం 2 వీలర్ల వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మొత్తం ప్రమాదాల్లో 70% హైవేలపై జరుగుతున్నాయన్నారు. ఇందులో అత్యధికంగా యువకులే ఉన్నారన్నారు. ప్రమాదాల్లో తప్పు చేసిన వారే కాకుండా అమాయక ప్రజలు సైతం బలి అవుతున్నారన్నారు. ప్రతి ప్రయాణికుడు వాహనదారుడు వేగ పరిమితులను అనుసరించి డ్రైవింగ్ చేయాలని అన్నారు. హెల్మెట్ ను ధరించడం ద్వారా 40 శాతం పైబడి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలు రక్షించుకోవచ్చు అన్నారు. మత్తు పదార్థాలు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి



ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. త్రిబుల్ రైడింగ్ బ్లూటూత్ హెడ్ ఫోన్స్ ధరించి డ్రైవింగ్ చేయడం, సరికాదన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెంచుకొని ఉంటారని, వినోదం కోసం చేసే చిన్న పొరపాటుతో బంగారు భవితవ్యం ఒక్కసారిగా ఆవిరి అయిపోతుందన్నారు. ఇది కన్నవారి కి కడుపు కోతను మిగులుతుందన్నారు. అంతేకాకుండా అమాయకులైన ప్రాణాలను సైతం బలిగొంటుందన్నారు. ఆర్టీవో భరత్ చవన్ మాట్లాడుతూ ప్రతి 1000 కిలోమీటర్లలో రోజుకు 2000 మంది బాధితులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. జనాభాతో పాటు రోజురోజుకు వాహనాల సంఖ్య కూడా పెరుగుతోందని దానికి సమాంతరంగా ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి



అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఒకటిన్నర లక్ష నుంచి 1.60 లక్షల మంది చనిపోగా 5 లక్షల మంది గాయాల పాలవుతున్నారన్నారు. నగరంలో 25 వేల ఆటోలు 1, మోటార్ సైకిళ్ళు తిరుగుతున్నాయి అన్నారు. నిధానమే ప్రధానమని వాహనాలను వేగంగా నడపరాదని అన్నారు. చనిపోతే ఆ కొరతను ఒక్కరూ పూడ్చలేరు అన్నారు. ప్రమాదానికి గురైన వారిని కాపాడితే ప్రభుత్వం రూ 5000 రివార్డును ప్రకటిస్తుందన్నారు. ట్రాఫిక్ క్లియరెన్స్ కు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమానికి కళాశాల అడ్మినిస్ట్రేషన్ డీన్ బి వై మోహన్ అధ్యక్షత వహించగా ఎం.వి.ఐ లు సుధాకర్, నాగరాజా నాయక్, ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ తాలూకా సిఐ శ్రీధర్, ఏ ఎం వి ఐ బాబుకిషోర్, కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# స్టాంటన్ పురం మండల పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల కొరత

కర్నూలు ప్రతినిధి జనవరి 27(రిపబ్లిక్ న్యూస్) అభివృద్ధి కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం మరియు జనసేన పార్టీ సిద్ధాంతం ఈరోజు కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం కర్నూలు అర్బన్ మండలం స్టాంటన్ పురం లో మండల పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల కొరత ఉన్న సమస్య పరిష్కారానికై జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ పాణ్యం నియోజకవర్గ నాయకులు P B V% సుబ్బయ్య రాయలసీమ జోన్ 2 కార్య నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ గారు కృష్ణ బాబు కర్నూలు జిల్లా DEO శ్యాముల్ పాల్ కలిసి వినతి పత్రం అందజేయడం



జరిగింది. ఇందుకుగాను డీఈఓ స్పందించి అక్కడ ఉన్నటువంటి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని అందుకు మీ సహాయ సహకారాలు కూడా అవసరమని సంధ్యా




విక్రమ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి. మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కలిసిన వైసిపి ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి



కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనవుడు వైఎస్ఆర్సిపి ఐటి విభాగం అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ సోమవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి కు ఇటీవల వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ అధ్యక్షులుగా వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ప్రకటించింది. దీంతో చంద్రశేఖర్ రెడ్డి స్థానిక మండల వైసీపీ నాయకులు తో కలిసి వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ లను కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారం లో లేకపోయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ముందుండాలని తమకు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తెలియజేశారని, అందువల్ల టిడిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వైఎస్ఆర్సిపి తరఫున పోరాటాలు చేసినందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిష్కార పురోగతిని అర్జీదారుడుకి తెలియజేయాలి

**- నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు**




కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు పునరావృతం కాకుండా, సమస్యల పరిష్కార దశను ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలు ఒక్కొక్కటిగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..:** 1. వెంకటరమణ కాలనీలో రోడ్ నెంబర్ 4లో పశువులను పెంచుకుంటూ, వ్యర్థాలను తన స్థలంలో వేస్తున్నారని స్థానికుడు లక్ష్మీపతి యాదవ్ ఫిర్యాదు చేశారు. 2. వాసవి నగర్ నందు మురుగు కాలువలు నిర్మించాలని స్థానికురాలు నజియా బేగం విన్నవించారు. 3. సుస్మితా నగర్ నందు పైప్‌లైన్‌ను తమ ఇంటి వరకు పొడిగించాలని స్థానికులు బి.హరిచంద్ర కోరారు. 4. బృందావన్ నగర్, నాగేంద్ర నందు సిసి రహదారులు, కల్వర్ట్ నిర్మించాలని స్థానికులు సంపత్ కుమార్, జగదీష్, అశోక్ రెడ్డి, సత్యనారాయణ కోరారు.
5. ప్రేమనగర్ నుండి జాతీయ రహదారి వరకు రహదారి విస్తరణ ప్రతిపాదనను రద్దు చేయాలని, అక్కడ జనసంచారం లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుల్లారెడ్డి, స్థానికులు బి.రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మి నారాయణ తదితరులు కోరారు.

## జాతీయ అంతర్జాల సదస్సులో ప్రతిభ చాటిన క్లస్టర్ విద్యార్థులు



**కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్):** కె ఆర్ కె ప్రభుత్వ కళాశాల ఆద్దంకి నిర్వహించిన గణితమృతం జాతీయ అంతర్జాల సదస్సులో క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల విద్యార్థులు డి నిఖిల్ సెకండ్ బీకాం, ఇ.లక్ష్మీనరసింహ సెకండ్ బిఏ సంయుక్తంగా సమర్పించిన అప్లికేషన్స్ ఆఫ్ బయో స్టాటస్టిక్స్ అనే పరిశోద నపత్రంలో ప్రథమ స్థానంలో ఎంపికై ఉత్తమ పరిశోధనగా పత్రంగా రూ 2000 నగదు బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బిఆర్ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ డాక్టర్ అక్తర్ బాను విజేతలను అభినందించారు. పరిశోధన వైజ్ఞానిక ఆవిష్కరణలో క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థులు ముందుండాలని వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ తెలిపారు.

# లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చిత్ర పటాన్ని మార్చేసింది

## లోకేష్ పాదయత్ర ప్రజల్లో ధైర్యం, భరోసా కలిపించింది

### : ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
నాడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిందని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు. యువగళం పాదయాత్ర సోమవారం తో రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కర్నూలు నగరంలో ని ఎం.పి కార్యాలయంలో ఆయన మాట్లాడారు..రాష్ట్రంలో ని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 233 మండలాలు, 2.097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలో మీటర్ల మేర ప్రజల కష్టాలు వింటూ లోకేష్ పాదయాత్ర సాగించారన్నారు. వైకాపా అరాచక పాలనతో నలిగిపోయిన ప్రజలకు లోకేష్ పాదయాత్ర ధైర్యం , భరోసా కలిపించిందన్నారు..జగన్ ప్రభుత్వం పాదయాత్ర ను అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసినా లోకేష్ ఎక్కడా అధైర్య పడకుండా ముందుకు సాగారన్నారు..ఇక కూటమి గెలుపులో యువగళం పాదయాత్ర కీలక పాత్ర పోషించిందన్న ఎం.పి నాగరాజు.. పాదయాత్ర లో ఇచ్చిన హామీలను లోకేష్ నెరవేరుస్తూ వస్తున్నారన్నారు.

# మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ దక్కడం పట్ల హర్షం



సంబరాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకుల దృశ్యం

బండి ఆత్మకూరు ,జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):- అలుపెరగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సంతోషకరమని ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పూల వెంకటసుబ్బన్న మాదిగ, ఇటిక్యాల శివకుమార్ ,జాలి దశరథుడు, గంటె పోగు బాబు రావులు అన్నారు. ఇందులో భాగంగా వారు మండల కేంద్రం బండి ఆత్మకూరులో సోమవారం ఇతర ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు, అగ్రవర్ణ పేదల కోసం నిరంతరం ఉద్యమాలు చేసిన ఉద్యమకారుడు మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్న నిరుపేదల పక్షాన 30 సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటం, ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూ సమాజంలో అందరి కోసం పాటుపడిన ఏకైక వ్యక్తి మందకృష్ణ అని వారు కొనియాడారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అయినటువంటి పాలుట్ల సురేష్, అడ్డాకుల చిట్టెన్న, అడ్డాకుల సుబ్బరాయుడు నాగన్న, బాలస్వామి, జాలి గోపాల్, శివ, వెంకటేశ్వర్లు, బాలి సరోజమ్మ, కమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా హెళగుంది మండలం ముద్దటమాగి

# ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి సస్పెన్షన్



ఎస్. శ్యామ్యూల్ పాల్ జిల్లా విద్యాధికారి.

కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు జిల్లా హెళగుంది మండలం ముద్దటమాగి ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు మద్యం మత్తులో విద్యార్థులను చితకబాదిన ఘటనలో ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ ఉత్తర్వులు జారీ చేశారు.పాఠశాల టాయిలెట్ లో మద్యం సీసాలను గుర్తించిన విద్యార్థులను, మద్యం సీసాలు చూశారన్న ఆగ్రహంతో విద్యార్థులను చితకబాదినట్లు ఎంఈఓ జగన్నాథం నివేదిక ఇచ్చారు. నివేదిక ఆధారంగా ఉపాధ్యాయుని సస్పెండ్ చేయడమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి గారు పేర్కొన్నారు . ఉపాధ్యాయుడు రోజు మద్యం సేవించి పాఠశాలకు వస్తున్నట్లు ఎంఈఓ ప్రాథమిక విచారణలో నివేదించారని, ఉపాధ్యాయుడి సస్పెన్షన్ చేయడం జరిగినది. జరిగిన ఘటన తీవ్రత ఆధారంగా క్రిమినల్ కేసు నమోదు చేయాలని హెళగుంద మండల విద్యాధికారి గారిని ఆదేశించడమైనది.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను వైఎస్ఆర్సిపి కొనసాగిస్తుంది



**కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**
ఈరోజు మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మాజీ అధ్యక్షురాలు ఎస్ వి విజయ మనోహరి వైఎస్ఆర్ సీపీ పార్టీకి చెందిన సీనియర్ దళిత నాయకులు ఎస్ వి దంపతులను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి , మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీకి చెందిన దళిత నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని అందించడం చాలా చాలా ఆనందంగా ఉంది అని అంబేద్కర్ అట్టడుగు వర్గాలకు చేయాలనుకున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలన్నీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని భవిష్యత్తు మొత్తం వైఎస్ఆర్సిపి దేనిని తెలిపారు. వైఎస్ఆర్సిపి దళితులకు అండగా నిలుస్తుందని దళిత వర్గానికి చెందిన సామాన్య కార్యకర్తలను కూడా ఎమ్మెల్యేలను ఎంపీలను చేసిన ఘనత వైఎస్ఆర్సిపి పార్టీ దేనిని తెలిపారు. దళిత నాయకులు ఎస్వి దంపతులతో పాటు ఇటీవల వైఎస్ఆర్సిపి పార్టీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరిని సన్మానం చేసి అదే విధంగా అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు కార్యక్రమంలో దళిత సోదరులు వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ విద్యాసంస్థల్లో విద్యార్థినిపై క్షుద్ర పూజలతో హత్యాయత్నం

## యాజమాన్యాన్ని అరెస్టు అరెస్టు చేయాలి: ఎస్ఎఫ్ఐ , ఐద్వా









కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు నగశి వారిగ్లో బి. తాండ్రపాడు సమీపంలో ఉన్న S. R జూనియర్ కళాశాల నందు బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న 18 సంవత్సరాలు అమ్మాయి 26వ తేదీ రాత్రి 11:30 గంటల సమయంలో తన రూమ్ లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె రూమ్ లోకి చొరబడి విద్యార్థిని జుట్టుని కట్ చేసి, పదునైన కత్తితో చెయ్యిని కోసి అమ్మాయి నిద్రలో నుంచి లేస్తున్న సమయంలో పరారయ్యారు. తర్వాత అమ్మాయి గట్టిగా అరవడంతో యాజమాన్యం వచ్చినా కూడా సరిగ్గా పట్టించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. తల్లిదండ్రులకు కూడా పరిస్థితిని తెలియజేయకుండా మరుసటి రోజు మధ్యాహ్నం వరకు ఉన్నారు. వేరే విద్యార్థి ద్వారా సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన కళాశాలకు వచ్చి ఇదేంటని ప్రశ్నించడంతో తల్లిదండ్రులను కూడా నచ్చ చెప్పే సద్దుమణికే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు అక్కడికి ఇది ఏంటని ప్రశ్నిస్తే సరైన సమాధానం కూడా చెప్పకుండా యాజమాన్యం తప్పించుకున్నారు. దీంతో విద్యార్థి సంఘాలు మహిళా సంఘం కలిసి రోడ్డుమీద ధర్నా నిర్వహించారు. ఎస్సార్ విద్యాసంస్థలు రద్దు చేయాలి. ఎస్సార్ యాజమాన్యాన్ని అరెస్టు అరెస్టు చేయాలి. విద్యార్థినీలకు రక్షణ కల్పించాలి. దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని చేశారు. ఈ కార్యక్రమంలో 5వ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణమ్మ, అలివేలమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప , అబ్దుల్లా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ నగర ఉపాధ్యక్షులు అబుబక్కర్, ఐద్వా జిల్లా నాయకులు పద్మ, ధనలక్ష్మి, శ్యామలమ్మ, జయమ్మ , సుజాత ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, ఎస్ఎఫ్ఐ పిఎస్ఎన్ జిల్లా కన్వీనర్ అమర్ బాబు, యూనివర్సిటీ కన్వీనర్ రామకృష్ణ, పిడిఎస్యు జిల్లా నాయకులు రమణ, ఎస్ఎఫ్ జిల్లా నాయకులు శరత్ కుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు పృథ్వీ , మనోహర్ విద్యార్థిని బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### - మాజీ రాజ్యసభ సభ్యులు- టీజీ వెంకటేష్





కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
విజయనగర సామ్రాజ్యాధినేత, పరిపాలన దక్షుడు శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కోరారు. శ్రీకృష్ణదేవరాయల 555 జయంతి సందర్భంగా స్థానిక గౌరీ గోపాల్ హాస్పిటల్ కూడలిలో ఉన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాయల్ అఫీషియల్స్ ప్రొఫెషనల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలం స్వర్ణ యుగమని, ఆయన పాలనను నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకవైపు ప్రజలకు అవసరమైన సాగు,త్రాగునీటి కోసం ఎన్నో చెరువులు తవ్వించిన ఘనత ఆయనకే ఉందన్నారు. అవి నేటికీ వాడుకలో ఉంటూ ఇప్పటి ప్రజల అవసరాలు తీర్చడంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అలాగే దేశభాషలందు తెలుగు భాష లెస్స అని తెలుగు జాతి కీర్తిని చాటి చెప్పిన ఘనత కృష్ణదేవరాయలకే దక్కుతుందని టీజీ వెంకటేష్ అన్నారు. రాజ్య ప్రజల సంక్షేమంతో పాటు కళలకు, కళాకారులకు, కవులకు తగిన ప్రాధాన్యతను ఇస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలు మాత్రమేనని ఆయన అన్నారు. అటువంటి వ్యక్తి గురించి భావితరాలకు తెలియచేయవలసిన అవసరం ఎంతో ఉందని, అందులో భాగంగా ఆయన సేవలు వివరిస్తూ జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే చేయాలని టీజీ కోరారు. అలాగే కాపు, బలిజ కులస్తులు తమకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ఎప్పటినుంచో పోరాడుతున్నారని దేశంలో రిజర్వేషన్ డిమాండ్ ఎక్కువగా ఉండటం వల్ల ప్రభుత్వాలు చేయలేకపోతున్నాయని టీజీ తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ ఒక నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారు డిప్యూటీ ముఖ్యమంత్రి కావడంవల్ల కాపు, బలిజ కులస్తులకు ప్రత్యేకమైన గుర్తింపు లభించింది అన్నారు. దీనివల్ల ఈ కులాలు ప్రజలు అభివృద్ధి చిందేందుకు ఎంతో దోహదం చేస్తుందని టీజీ అన్నారు. నగరంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు కొన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ వాటిని అధికమించి ఏర్పాటు చేసుకోగలిగామని, భవిష్యత్తులో ఈ విగ్రహానికి మండపం ఏర్పాటుకు తన వంతుగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయల్ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ వై సత్యనారాయణ, ఆర్జా రామకృష్ణ, కోనేటి చంద్రబాబు, చింతలపల్లి రామకృష్ణ, కోనేటి వెంకటేశ్వర్లు, మాజీ డిఎస్పిలు రామనాథ్, వెంకటేశ్వరరావు, కొట్టే చెన్నయ్య, విజయలక్ష్మి, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

# పందికోన, వేదావతి ప్రాజెక్టుల పనులు పూర్తి చేయండి






కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)
పందికోన, వేదావతి ప్రాజెక్టుల పనులను వెంటనే పూర్తి చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం పందికోన రిజర్వాయర్ ను సందర్శించిన జిల్లా కాంగ్రెస్ బృందం కర్నూలు డిసిసి అధ్యక్షులు పి మురళీకృష్ణ మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ నుండి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని కానీ ఇవ్వడంలేదని, రాయలసీమ ఉమ్మడి జిల్లాలైన కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలకు సాగునీరు, తాగునీరు ఇవ్వాలని కానీ అధికారులు అమలు చేయడం లేదని ఫిబ్రవరిలో నీటిని ఆపకుండా కరీఫ్ సీజన్ వరకు రైతులకు నీరు అందించి ఖరీఫ్ పంటలను ఆదుకోవాలని మురళీకృష్ణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాయలసీమ జిల్లాల రైతులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం అమృతాపురం గ్రామం వద్దగల వేదావతి రిజర్వాయర్ ప్రాజెక్టును కాంగ్రెస్ బృందం సందర్శించి పరిశీలించినది. మురళీకృష్ణ మాట్లాడుతూ వేదావతి ప్రాజెక్టు 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని 1800 కోట్లు ఆనాటి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, అనంతరం 2019 లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో 1600 కోట్లకు కుదించిందని ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం అందలేదని, ప్రాజెక్టు పనులు శంకుస్థాపనకే పరిమితమైందని, పనులు నిలిచి పోయాయని ప్రస్తుతం ఉన్న టిడిపి ప్రభుత్వమే ఆనాడు వేదవతి ప్రాజెక్టు పనులు చేపట్టింది కనుక నిధులు కేటాయించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వేదవతి ప్రాజెక్టు పూర్తయితే దాదాపు 196 గ్రామాల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందుతుందని దాదాపు 8 టీఎంసీల నీరు ఎత్తిపోస్తే దాదాపు 1,50,000 ఎకరాలకు పైగా సాగునీరు పంటలకు అందించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ బడ్జెట్ లోనైనా నిధులు కేటాయించి రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేస్తుందని లేదంటే ప్రాజెక్టు పనులు పూర్తి చేయకపోతే రైతులు రైతు కూలీలు వలసలు పోవాల్సి వస్తుందని ప్రాజెక్టు పనులు పూర్తయితే రైతులు రైతు కూలీలకు వలసలు వెళ్లకుండా చేతినిండా పనులు ఉంటాయని కనుక త్వరలో ఈ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అధికారులు తక్షణమే ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిని కలిసి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతామని లేదంటే రైతులు రైతు కూలీలు ప్రజల తరఫున పందికోన వేదవతి ప్రాజెక్టు పనులు పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని మురళీకృష్ణ డిమాండ్ చేశారు.

# కమనీయం... కామేశ్వరి, మహానందీశ్వరుల కళ్యాణం



మహానంది,జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):
మహానందిలో శ్రీ గంగ, శ్రీ కామేశ్వరి దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి దంపతులకు పుష్య మాసం, సోమవారం, బహుళ త్రయోదశి పురస్కరించుకుని కళ్యాణోత్సవం కన్నుల పండుగగా సాగింది. వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, అర్చకులు జనార్దన శర్మలు స్థానిక అలంకార మండపంలో స్వామి, అమ్మవారు కొలువు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, మాంగల్య ధారణ, అక్షింతల సమర్పణ పూజలను శాస్త్రోక్తంగా చేపట్టారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# ప్రజలే ఫస్ట్ నినాదంతో ముందుకు వెళ్లాలి

## అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,: 'ప్రజలే ఫస్ట్' అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 7 శాఖల్లో పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై సేకరించిన సర్వే ఫలితాలపై అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలులో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఐవీఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో లబ్దిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు.

# నీతుల కన్నా,,,ఆచరణ ముఖ్యం

నేటి కథ...

**కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**
ఒక పట్టణం,ఆ పట్టణంలోని ఒక చిన్న గ్రామంలో ప్రజలు చాలా నిశ్శబ్దంగా, అన్యోన్యంగా జీవించేవారు.ప్రతి సమస్యను గ్రామపెద్దల సమక్షంలో పరిష్కారం చేసుకొని,తమ లోపాలు గుర్తించడంతో పాటుగా విధానాన్ని మార్చుకొని ప్రజలు సంతోషంగా బతికారు.అలాంటి గ్రామానికి ఒక రోజు కొత్త పార్టీ నాయకులు అడుగు పెట్టారు.ఆ సందర్భంగా ఆ నాయకులు చెప్పే నీతులను ప్రజలు నమ్మారు.దీంతో గ్రామంలోని ప్రజల్లో కొత్త ఊహలు, అభిప్రాయాలు మొదలయ్యాయి.కాని చివరకు రాజకీయ నాయకుల మాటలు తమ పదవిని కాపాడుకోవడం కోసం చెపుతున్న నీతుల వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని కొంతకాలానికి గ్రహించారు.ఆ రాజకీయ పార్టీలకు ప్రజలే చైతన్యంతో బుద్ధి చెప్పడం ఆ దేశ ప్రజలకు ఆదర్శం అయింది.అప్పటి నుండి మారుమూల గ్రామంలో ప్రజలు పాటించిన రాజకీయ నియమాలను దేశ ప్రజలు పాటించారు.దీంతో రాజకీయ నాయకుల కుట్రలు ప్రజలను ఎదురించలేక పోయాయి.ఏమి చేయలేక రాజకీయ నాయకుల మనుగడ సాగాలంటే ప్రజల మధ్యలో బతకాల్సిందే అనే నిర్ణయానికి వచ్చి,ఎన్నికల్లో ఇచ్చే హామీలు నిలుపుకోవడం ప్రారంభించారు.ఈ నేపథ్యంలో దేశం అభివృద్ధి చెందడంతో దేశాన్ని ఇతర దేశాలు సైతం గౌరవించడం జరిగింది.మరి...కథలోకి వెళితే.... ఎక్కడైనా...ఏ ప్రాంతంలోనైనా రాజకీయ నాయకులు చెప్పిందే చెపుతారు.ఎన్నికలు వస్తే చాలు మా పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి అంతం చేస్తాం...ప్రజలకు న్యాయం చేస్తాం అని సూక్తి ప్రజల్లో ప్రచారం చేసుకోవడం అనవాతిగా మారింది.ఇలా ప్రచారం చేసుకోవడంతోపాటు ఎన్నికల్లో ప్రతి ఓటర్ కు రూ.500 నుండి రూ.5000 వరకు డబ్బులు పంపిణీ,సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను నమ్మిస్తారు అనేది ఆ గ్రామ ప్రజలకు తెలుసు.అయితే ఆ గ్రామానికి వచ్చిన %-%మనదేశం%-% పార్టీ నాయకుడు ప్రదీప్ నూతన ఆలోచనలతో అడుగుపెట్టాడు.ఆ గ్రామంలో పెద్ద సభ ఏర్పాటు చేసి,తమ పార్టీ గురించి ప్రజలకు నైతికతను బోధించగలిగారు. "మేము నీతులు చెప్పం...పాటిస్తాం,అవినీతిని దూరం చేస్తాం" ప్రజల సంతోషం మా లక్ష్యం. ఇప్పటివరకు దోచుకున్న పార్టీల నుండి ప్రజలు బయటపడాలంటే మా పార్టీని ఆదరించండి అంటూ పెద్దపెద్ద మాటలు చెప్పారు.అతని మాటలు నమ్మిన ప్రజలు వారిని ఆదరించారు.అయితే,కాలక్రమేణా గ్రామంలో కొన్ని మార్పులు ప్రారంభమయ్యాయి.పార్టీ నాయకులు మొదట ప్రజలకు సహాయం చేసినప్పటికీ, తర్వాత వారి స్వార్థ ప్రయోజనాల కోసం పని చేయడం మొదలుపెట్టారు.చెప్పిన నీతులను తుంగలో తొక్కేశారు.ప్రతి సమస్యకు ప్రజల నుండి డబ్బు వసూలు చేయడం,అవినీతి చేయడం,కుటుంబాల్లో చిచ్చులు పెట్టడం,కుటుంబాలను చీల్చడం, మతం,కులం పేరుతో రాజకీయాలు చేయడం వంటి కార్యకలాపాలు జరిగాయి. ఇలాగే కొన్ని సంవత్సరాలు గడిచాయి.ఆ గ్రామంలో %-%మనదేశం%-% పార్టీ నాయకులు చేసే అవినీతి,దారుణాలు,దుర్మార్గాలు, స్వార్థపూరిత రాజకీయాలను పార్టీ పెద్దలకు చెప్పిన కూడా పార్టీ పెద్దలు సైతం దృతరాష్ట్రుడి వలె కళ్ళకు గంతలు కట్టుకున్నట్లుగా వ్యవహారించారు.ఈ వాస్తవాలను గుర్తించిన యువకుడు నవీన్ ప్రజలను రాజకీయాల పట్ల చైతన్యం చేయాలనీ నిర్ణయం చేసుకున్నాడు.అదే లక్ష్యంతో పని చేస్తున్న యువకుడి పట్ల %-%మన దేశం%-%పార్టీ నాయకులు కుట్రలు చేయడం మొదలుపెట్టారు.నవీన్ కుటుంబం ఆర్థిక విధానం,కుటుంబ సభ్యుల్లో ఐక్యతను చీల్చడానికి ప్రయత్నం చేశారు.ఆ ప్రయత్నంలో నవీన్ కుటుంబం మొత్తం ఒకరికి ఒకరు లేకుండా దూరం అయ్యారు. అయినా కూడా నవీన్ తన లక్ష్యంను వీడలేదు.కుటుంబంలోని సభ్యులను దూరం



చేసుకున్నాడు.బంధువులు ఆరోపణలు చేసిన తట్టుకున్నాడు.ఆకలి,కన్నీళ్లతో జీవనం చేశాడు.అవమానాలు పడ్డాడు. ఏదిఏమైనా ప్రజలకు ఏ సమస్య వచ్చిన అండగా నిలవడం,అధికారులతో దైర్యంగా మాట్లాడడం వారి సమస్యలను పరిష్కారించడం జరుగుతుంది.కాని ప్రజలు మాత్రం నవీన్ ను సైతం నమ్మకుండా రెండు పడవల మీద ప్రయత్నం చేశారు.అలాంటి పరిస్థితుల్లో నవీన్ స్నేహితులు కొందరు నవీన్ త్యాగంను ప్రజలు వాడుకుంటున్నారు.అతని లక్ష్యంను గుర్తించలేని అమాయకులుగా బతుకుతున్నారని గ్రహించారు.అప్పుడు వారు నవీన్ లక్ష్యం...గ్రామప్రజల సంతోషం...అతనిలో ఎలాంటి స్వార్థం లేదు...అతని స్నేహితులుగా మనం నవీన్ కు అండగా నిలవాలి.నవీన్ ఆశయ సాధన కోసం పాటుపడాలనే నిర్ణయం చేసుకున్నారు.తక్షణమే నవీన్ ఆశయసాధన కోసం పాటుపడడమే పనిగా పెట్టుకున్నారు.కాలక్రమేణా మనదేశం పార్టీ నాయకుల కుట్రలు బైటపడతాయి.అదే సమయంలో మనదేశం పార్టీ సమావేశాలకు ప్రజలు హాజరుకావడం మానివేశారు.ఇది గ్రహించిన నవీన్ స్నేహితులు గ్రామంలోని ప్రతి ఓటర్ ను కలిసి గ్రామంలో జరుగుతున్న రాజకీయ విధానం పట్ల చైతన్యం చేశారు. అప్పటి నుండి గ్రామప్రజలు నవీన్ విధానాలను పెద్దఎత్తున ప్రచారం చేశారు.ఆ ప్రచారం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చింది.నీతులు చెప్పే నాయకుల వల్ల మన గ్రామానికి న్యాయం జరగదు.ఆ నీతులు పాటించేవారికి మన మద్దతు ఉండాలని ప్రజలు నిర్ధారణ చేసుకున్నారు. ఆనాటి నుండి నవీన్ కు మద్దతు పలికారు. ఈ పరిస్థితిలో ఆ గ్రామంలో కుట్రలు చేసే రాజకీయాలను ప్రజలే తరిమి తరిమి కొట్టారు.తమ భావితరం కోసం ఇలాంటి నిర్ణయం చేయడంతో గ్రామంలోని ప్రతి రాజకీయపార్టీ నాయకుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేశారు.ఆ గ్రామంలో జరిగిన అభివృద్ధి పరిణామాలను దేశప్రజలు గుర్తించారు.దీంతో ప్రజలు చైతన్యం అయ్యారు.ఆనాటి నుండి రాజకీయ విధానాల్లో మార్పు రావడం,ఆ దేశం అభివృద్ధి చెందడం జరిగింది.

### గుణపాఠం :

మాటలు చెప్పడం కంటే వాటిని ఆచరణలో నిలబెట్టడం ముఖ్యం.ప్రజలు నాయకులను గుడ్డిగా నమ్మకూడదని,వాటిని పరిశీలించి మాత్రమే మద్దతు ఇవ్వాలనే పాఠం నేర్చుకున్నారు.

### కథ ముగింపు :

ప్రజలు కలసికట్టుగా జీవించడమే కాకుండా,నిజమైన నాయకత్వానికి విలువ ఇవ్వాలి.స్వార్థపూరిత రాజకీయ పార్టీలను గ్రహించడం.

### కథ సారాంశం :

మాటలు చెప్పేవారిని కాక,ఆచరణలో మంచిని చాటేవారికి మాత్రమే ప్రజలు నమ్మాలి.పదవుల కోసం ఇచ్చే హామీలు తాత్కాలికం...భవిష్యత్ కోసం ఇచ్చే హామీలు నిరంతరం...భవిష్యత్ కోసం గ్రామం,పట్టణం,దేశం కోసం పాటుపడే వారికి అవకాశం ఇద్దాం...దేశప్రగతికి పాటుపడదాం...

# ఢిల్లీలో వేడెక్కిన రాజకీయాలు

## రెండు మేనిఫెస్టోను విడుదల చేసిన ఆమ్ఆద్మీ పార్టీ

ముంబై,: ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. అసెంబ్లీ ఎన్నికలకు మరో తొమ్మిది రోజులే సమయం ఉండటంతో అధికార, విపక్ష పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇక అధికార ఆమ్ ఆద్మీ పార్టీ రెండో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇప్పటికే మధ్యతరగతి ప్రజల కోసం ఆప్ మేనిఫెస్టో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా 15 గ్యారెంటీలతో ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కొత్త మేనిఫెస్టో రిలీజ్ చేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన, ప్రజాసేవల్లో మెరుగుదల వంటి 15 కీలక వాగ్దానాలు చేశారు. ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని వెల్లడించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులకు ఉచిత బస్? సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. మెట్రో ఛార్జీల్లో 50శాతం రాయితీ ఇస్తామని హామీ ఇచ్చారు. 15 పోల్ గ్యారెంటీలు ఇవే..ఉపాధి హామీ.. ప్రతి మహిళకు రూ.2,100.. నేరుగా బ్యాంకు ఖాతాకే నగదు జమ. సంజీవని యోజన పథకం కింద 60 ఏళ్లు పైబడిన వారికి ఉచిత చికిత్స (ప్రభుత్వ, ప్రైవేటు



ఆసుపత్రుల్లో వైద్య చికిత్స), 24 గంటల నీటి సరఫరా, యూరప్ తరహాలో రోడ్లు, యమునా నదిని శుభ్రం చేస్తాం, డాక్టర్ అంబేద్కర్ స్కాలర్‌షిప్ పథకం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, ఢిల్లీ మెట్రోలో 50 శాతం రాయితీఅర్చకులు, గ్రంథులకు ఒక్కొక్కరికి రూ.18వేలు, కౌలుదారులకు ఉచిత విద్యుత్, నీరు మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచటం,రేషన్ కార్డుల మంజూరు, ఆటో, టాక్సీ, ఇ-రిక్షా డ్రైవర్లకు జీవిత బీమా, వారి కుమార్తె వివాహానికి రూ. 1 లక్ష సాయం, పిల్లలకు ఉచిత కోచింగ్, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మధ్యతరగతి ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి అరవింద్ కేజ్రీవాల్ ఏడు డిమాండ్లు లేవనెత్తారు. 'విద్యా బడ్జెట్‌ను రెండు నుంచి పది శాతానికి పెంచాలి, ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి. మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా ఉన్నత విద్యకు సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. ఆరోగ్య బడ్జెట్‌ను పది శాతానికి పెంచాలి, ఆరోగ్య బీమాపై పన్ను తొలగించాలి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర వస్తువులపై జీఎస్టీని తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. రైళ్లలో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ ఇవ్వాలి' అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ బడ్జెట్‌ను మధ్యతరగతి ప్రజలకు అంకితం చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# నందీశ్వర స్వామికి ప్రదోష కాల విశేషాభిషేకం

- సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా పూజలు
- నందీశ్వర అభిషేకాన్ని తిలకించిన వేలాది భక్తులు





మహానంది, జనవరి 27,(రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కొలువైన శ్రీ నందీశ్వర స్వామి వారికి పుష్య మాసం, బహుళ త్రయోదశి పురస్కరించుకొని సోమవారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, అర్చకులు రఘుశర్మ, ధర్మతేజ, అర్చకులు ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు జరిపారు. అనంతరం నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, గంధం, చందనం, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులు భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

# మహానందిలో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పందాల పోటీలకు ఏర్పాట్లు







మహానంది, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానందిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మహానంది మండల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ నరాల మౌళీశ్వర రెడ్డి, మహానంది ట్రస్ట్ బోర్డు మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు లు తెలిపారు. మహానందిలో ఎడ్ల బలప్రదర్శన పోటీల ప్రాంగణాన్ని సోమవారం మండల నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ప్రతి ఏడాది మహానందిలో అత్యంత వైభవంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు జరుగుతాయన్నారు. ఎప్పటి లాగే ఈ ఏడాది సైతం ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సీనియర్స్, సబ్ జూనియర్స్, న్యూ కేటగిరీ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. మహానందిలో జరిగే ఒంగోలు జాతి ఎద్దుల పోటీలు అంటే రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎడ్ల యజమానులు ఆసక్తిగా పాల్గొంటారన్నారు. వేలాదిగా హాజరయ్యే రైతులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టేందుకు అందరి సహకారంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, అబ్బీపురం హరిప్రసాద్ రెడ్డి, మసీదుపురం ఒంటెద్దు ప్రతాప్ రెడ్డి, మారెడ్డి సుబ్రహ్మణ్యం, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లకిలో విహరించిన మహానందీశ్వర దంపతులు





మహానంది, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):
మహానందిలో కొలువైన మహానందీశ్వర దంపతులకు సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని ,నాగేశ్వర శర్మ,హనుమంతశర్మ, అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. గోమాతలను పట్టు వస్త్రాలతో అలంకరించి గోపూజ చేశారు. స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, అలంకార హారతులు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. పుష్యమాసం, బహుళ త్రయోదశి సందర్భంగా జరిగిన పల్లకి ఉత్సవంలో పలు ప్రాంతాల భక్తులు పాల్గొని శివనామస్మరణ చేస్తూ పల్లకి వెంట నడిచారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం వినతులు

**కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**



"ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం" జిల్లా కమిటీ ఆ జనరల్ సెక్రెటరీ రాజేష్ మరియు సంఘ సభ్యులు, జిల్లాలో గోనెగండ్ల, గూడూరు, సి బెలగల్, నందవరం మండల కేంద్రాలలో జీనియస్ గ్లోబల్ ప్రైవేట్ పాఠశాలలో పాఠశాలకు విద్యార్థులను, సుమో, టాటా మ్యాజిక్, వంటి చిన్న వాహనాలలో అధిక సంఖ్యలో ఓవర్ లోడుతో పాఠశాలకు తీసుకెళ్తున్నారు, ఇది ప్రమాదకరం, పాఠశాల యాజమాన్యం విద్యార్థులను సురక్షితముగా స్కూల్ బస్సులలో తీసుకొని వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కల్లూరు మండల కేంద్రంలోని అజీముద్దీన్ నగర్ లోని తస్లిమా పొదుపు సంఘం సభ్యులు, మా పొదుపు సంఘం తరపున వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నము, చిన్న పరిశ్రమ ఏర్పాటు కొరకు మా పొదుపు సంఘానికి ఉచితంగా స్థలము కేటాయించగలరు కోరుతూ అర్జీ సమర్పించారు. "ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్" జిల్లా ప్రెసిడెంట్ కె.శ్రీనివాసులు, జిల్లా సెక్రెటరీ కారుమంచి, సభ్యులు రాజేష్, శివ, తదితరులు జిల్లాలోని కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో అర్హత లేని డాక్టర్ల చేత వైద్యం చేస్తున్నారని, ఆసుపత్రులలో సరైన వసతులు కూడా కల్పించడం లేదని, ఇలాంటి కార్పొరేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

# ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలి

**లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు ప్రతినిధి జనవరి, 27 (రిపబ్లిక్ న్యూస్) ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎట్ టు వ్యూ ఆప్షన్ కింద మండల సర్వేయర్, హాలహర్వి వద్ద 58 రోజులుగా దరఖాస్తును ఇంత వరకు ఓపెన్ చేసి చూడలేదని సంబంధిత సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని సర్వే ఎడి ని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కు సంబంధించిన దరఖాస్తు ఏడు రోజులుగా పెండింగ్ లో ఉందని, కార్మిక శాఖ లాగిన్ లో గత 15 రోజులుగా ఒక దరఖాస్తు



ఇంతవరకు ఓపెన్ చేసి చూడలేదని, వచ్చే ఒకటి, రెండు అర్జీలు కూడా ఓపెన్ చేసి చూడకపోతే ఎలా కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఓర్వకల్లు తహశీల్దార్ లాగిన్ లో 49 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని, డిసిసి బ్యాంకు సిఈఓ లాగిన్ లో 8 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని త్వరితగతిన పరిష్కరించాలని, జెడ్ఎం ఎపిఐఐసి లాగిన్ లో 7 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని, గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రీఓపెన్ కేసులకు సంబంధించి 96 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, అందులో పత్తికొండ ఆర్డీఓ వద్ద 35, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 27 ఉన్నాయని వాటిని నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆర్డీఓ కర్నూలు వద్ద 18, పత్తికొండ ఆర్డీఓ వద్ద 12, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 10, వ్యవసాయ అధికారి వద్ద 2, జిల్లా రిజిస్ట్రార్, సివిల్ సప్లైస్ డిఎస్ఓ, డ్వామా వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి

**ఎం ఎస్ ఎం ఈ సర్వే పై దృష్టి పెట్టండి.**
**పిజిఆర్ఎస్ కు 189 దరఖాస్తులు.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి, జనవరి 27, రిపబ్లిక్ న్యూస్ :- ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండల, డివిజన్, మున్సిపల్ స్థాయిలో జరిగిన పిజిఆర్ఎస్ మినిట్స్ సిఎంఓ పీజీఆర్ స్ గ్రూపులో నోడల్ అధికారికి పోస్ట్ చేయాలన్నారు. రీ సర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేసి నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరించడంతో పాటు ఆడిట్ చేయాలన్నారు. పరిష్కరించ దగ్గ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలు వివరిస్తూ ఎండార్స్ చేయడంతో పాటు ఏ విధంగా పరిష్కరించగలమో అన్వేషించాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి వాస్తవాలు నిర్ధారణ చేసుకొని సరి చేసుకోవడంతోపాటు రీజాయిన్డెర్లు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.గ్రామ, వార్డు సచివాలయం



సిబ్బందిచే ఎంఎస్ఎంఈ సర్వే పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. హౌస్ హెల్డ్ మాపింగ్ సంబంధించి డిఇఓ, పోలీస్, ఇరిగేషన్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం తదితర శాఖలో 68,593 మంది మ్యాపింగ్ పెండింగులో ఉందని రెండు రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఇంకా 1514 దరఖాస్తులను వ్యూ చేయలేదని, 40 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని, 27 సీఎంఓ దరఖాస్తులు కూడా రీఓపెన్ అయ్యాయని వీటన్నిటిని తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులన్నిటిని చివరి 72 గంటల్లోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. కోవెలకుంట్ల మండలంలో ఎస్ఆర్బిసి కాలువ ఓవర్ ఫ్లో కారణంగా 140 హెక్టార్లలో శనగ పంట దెబ్బతినిందని వ్యవసాయ శాఖ, ఎస్ఆర్బిసి జాయింట్ నివేదికలు ఇస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో నమోదు చేయని 15 వేల ఎకరాలను వారం రోజులలో నమోదు చేసి తాసిల్దార్, ఆర్డీవో లాగిన్ ల నుండి పంపాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత కాలపరమితిలోగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన సమస్యలన్నిటిని ఆడిట్ చేయాలన్నారు.




**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1) డోన్ మండలం యాపదిన్న గ్రామ నివాసి షేక్షావలి తాను ఉపాధి దినసర కూలినని తనకు వృద్యాప పింఛన్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2) నందికొట్కూరు వాస్తవ్యుడు తాను మాజీ సైనికుడునని మిడుతూరు మండలం జలకనూరు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 586-2 లో 3.75 ఎకరాల స్థలాన్ని డి పట్టా మంజూరు చేశారని అయితే సదరు సర్వేనెంబర్ లో ఇతర వ్యక్తులపై ఉన్నట్లు తాసిల్దారు వారు చెప్తున్నారని తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
3) సిరివెళ్ల గ్రామంలో బాల వెంకటరమణ అనే వ్యక్తి 2018 నుండి ఎన్టీఆర్ భరోసా కింద తప్పుడు సర్టిఫికెట్ తో వికలాంగత్వ పెన్షన్ మొత్తం 6000 పొందుతున్నాడని విచారణ జరిపించవలసిందిగా కోరుతూ మహమ్మద్ భాష దరఖాస్తు సమర్పించారు.

లిఇంకా ఈ కార్యక్రమంలో 189 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి



**నంద్యాల జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్) :**
పట్టణం లో శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను అత్యంత వైభముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామిని మల్లికార్జున వై వి కృష్ణయ్య సంగశ్రీనివాసులు గురు ప్రసాద్ సుబ్బారాయుడు కాశిగారి శ్రీనివాసులు పాల్గొన్నవారు.

# 16 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు

**కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 415 మంది అభ్యర్థులు ఎంపిక.**





**కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు APSP రెండవ బెటాలియన్ లో 16 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ గారు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 738 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 480 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 277 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.లాంగ్ జంప్ లో 403 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 16 వ రోజు 415 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్

**యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తి - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

అయిదేళ్ల వైసీపీ అరాచక పాలనపై సమరశంఖం పూరించి, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర ప్రారంభమై రెండేళ్లు పూర్తయిందని, రాష్ట్రంలో 5 కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారని, ఉద్యోగాల్లేక నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు... ఇంటినుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన సామాన్య జనం, ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ యువనేత నారా లోకేష్ ఆనాడు జనంలోకి వెళ్లారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందని . ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర



ప్రజాచైతన్యంలో సంపూర్ణ విజయం సాధించిందన్నారుగత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం కీలకపాత్ర పోషించిందని ఆమె వివరించారు.

రాయలసీమలో రికార్డు సృష్టించిన యువగళం యాత్రను అడ్డుకునేందుకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ముందుకు సాగిన తీరు టిడిపి కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపిందని, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తూర్పుగోదావరి వరకు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు ఆనాటి అధికారపార్టీ చేయని కుట్రలు మరచిపోలేనివి అన్నారు. అయినా ఉక్కు సంకల్పంతో యజ్ఞంలా సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వైసిపి ముష్కరమూకల వల్లకాలేదని, చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవారుజాము 3.30వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్ పై నెలకొన్న అభిమానంతోపాటు అప్పటి అరాచక ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతకు అద్దం పట్టిందని, యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికార పార్టీలో ప్రకంపనలు చెలరేగాయని, గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారని బైరెడ్డి శబరి వివరించారు. 124రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ మేర సీమలో యువగళం పాదయాత్ర కొనసాగిందని, అనుక్షణం ప్రజల్లో మమేకమవుతూ యువనేత పాదయాత్ర సాగిందని, రాయలసీమలో యువగళానికి లభించిన అపూర్వస్పందన ఆనాటి అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేిందన్నారు .

# జిల్లా విద్యాధికారి చే ఆప్టా డైరీ మరియు కేలండర్ ఆవిష్కరణ

కర్నూలు ప్రతినిధి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)




నేడు కర్నూలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గౌరవ విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(ఆప్టా) 2025 సంవత్సర డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. జిల్లా విద్యాధికారి గారికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారి గా ప్రశంస పత్రం వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.కర్నూలు జిల్లా లో వున్న ఉపాధ్యాయ సమస్యలైన మెడికల్ రెయంబర్స్మెంట్, ఆన్లైన్ మొదలైన సమస్య లను ప్రస్తావించడం జరిగింది. సమస్య లపై జిల్లా విద్యాధికారి అనుకూలంగా స్పందించారు. కార్యాలయం లో సిబ్బందికి సూపర్డెంట్ రవికుమార్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు మొదలైన వారికి ఆప్టా డైరీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోఆప్టా జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సేవాలాల్ నాయక్ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మహబూబ్ బాషా ,రాజసాగర్ మరియు మునగాల మధుసూదన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com